ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. H. 309

ఆంధ్రభూమి చందా రేట్లు

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| | రు. | రు. | రు. |
| సంవత్సరానికి | 33-00 | 33-00 | 40-00 |
| ఆర్ సంవత్సరానికి | 16-50 | 17-50 | 21-00 |
| మూడు నెలలకు | 8-25 | 9-25 | 11-00 |
| ఒక నెలకు | 2-75 | — | — |

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111612

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

| | |
|---|---|
| క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి | 1-80 |
| కాంటోర్కట్ 250 సెం.మీ. 12 నెలలకు ... | 1-20 |
| కంపెనీ, బెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ... | 2-40 |
| కంపెనీ అర్ధ-ఆపన్యాసాలు సెం.మీ. ... | 1-60 |

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 7 : సంచిక 89 ★ సికిందరాబాద్ 30-12-1966 శుక్రవారం ★ 6 పేజీలు : 8 పైసలు

# కన్యల కనీస వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచే సూచన

## శాసనం రూపొందించే విషయమై కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

కనీనం 21 సంవత్సరాల వయస్సు లేని కన్యల వివాహాన్ని నిషేధించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

వివాహానికి గాను స్త్రీలకు కనీస వయస్సును 21 సంవత్సరాలుగా నిర్ణయిస్తూ ఒక శాసనాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర కుటుంబ నియంత్రణ సంస్థ పై సూచన చేసినది.

జనవరి 1వ తేదీన కేంద్ర కుటుంబ నియంత్రణ మండలి సమావేశం జరిగినప్పుడు ఈ సూచనపై పరిశీలన జరుగుతుంది.

స్త్రీ సంతానవంతురాలు కాగలగడానికి శారీరకమైన, తదితరమైన అనేక కారణాలు ఉంటాయనీ ఇట్టి కారణాలలో వయస్సు ఒకటనీ కేంద్ర కుటుంబ నియంత్రణ సంస్థ డైరెక్టర్ కర్నల్ బి.యల్ నైనా ఒక నివేదికలో పేర్కొన్నారు.

శారదా చట్టాన్ని అనేకపార్లు సవరించి బాలికలకు వివాహ యోగ్యమైన వయస్సు కనీనం 16 సంవత్సరాలైనా ఉండాలని తుదకు నిర్ణయించారు. దీని వల్ల సత్ఫలితాలు కలిగినట్టు కనిపిస్తున్నదనీ. వివాహ యోగ్యమైన వయస్సు పెంచడానికి శాసనం కాంచ నీయమైన పాదనంగానే కనిపిస్తున్నదని అయన వివరించారు.

వివాహ వయస్సు పెంచడం వల్ల సంతానోత్పత్తి జరిగే వయసు పరిధి తగ్గుతుందని కర్నల్ నైనా అభిప్రాయ పడ్డారు.

## మార్చి ఆఖరువరకూ కాశ్మీర్‌లో ఎన్నికల వాయిదాకు విజ్ఞప్తి

జమ్మూ, డిసెంబర్ 29 యుఎన్ ఐ

ఫిబ్రవరిలో శీఘ్రంగా మంచు కురుస్తుందికాబట్టి మార్చి ఆఖరువారంలోగా కాశ్మీర్‌లో ఎన్నికలు జరపవాదని ఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరపాలని అధికారపక్షం పట్టుపట్టడంచూస్తే ప్రజలకు ఓటుహక్కునిరాకరించి అక్రమాలకు పాల్పడాలని సంకల్పించినట్టు కనిపిస్తున్నదని ప్రతిపక్షాలు ఆరోపించాయి

ఏప్రిల్ పూర్వార్ధంలో కాశ్మీర్‌లో ఎన్నికలు జరిపితే బాగుంటుందని ఎలక్షన్ కమిషన్ చేసిన సూచనను ప్రతిపక్షాలు ఈవందర్భంలో ఉదహరించాయి.

ప్రజలు స్వేచ్ఛగా ఓటుచేయగల వాతావరణంలో నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు నైనా కొనని పక్షంలో తీవ్రమైన పరిణామాలు చెలరేగవచ్చునని ప్రతిపక్షాలు హెచ్చరించాయి.

## చిన్న పరిశ్రమలపట్ల ప్రభుత్వ వైఖరి ఆందోళనకరం'

అఖిల భారత సమాజ్య వర్కింగ్‌కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి.టి ఐ)

చిన్నతరహా పరిశ్రమలపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానమూ, పన్నుల విధానమూ పరిశ్రమల అభివృద్ధికి అనువైనది కాదని ఆ పరిశ్రమల సమాజ్య వర్కింగ్‌కమిటీ ఆందోళన ప్రకటించింది.

కార్పొరేట్ రంగంపై ప్రస్తుతం పన్నులు విధించేతీరు ప్రస్తుత విధానానికి అనుగుణంగాలేదని పేర్కొంటూ కమిటీ ఒక తీర్మానం ఆమోదించింది. సంపద కేంద్రీకృతం కాకుండా నిరోధించడం, ఉత్పత్తిదారులలో అధిక సంఖ్యాకులకు అవకాశాలు కల్పించడమే వేది ప్రభుత్వ విధానం కాగా, ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిమాత్రం దానికి అనుగుణంగా లేదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

చిన్నతరహాపరిశ్రమ సంస్థలకు వచ్చే లాభాలలో 10 శాతంమేర పన్నులు వేయరాదని ఆ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## 'అమెరికా దాడులలో వియత్నామ్ ప్రజలు మరణించనేలేదట'

వైట్‌హౌస్ ప్రతినిధి ప్రకటన

ఆక్లెండ్ (కెల్సాసి) డిసెంబర్ 29 (ఎ.ఏ)

ఉత్తర వియత్‌నామ్‌లో సైనికుల పౌకలపైతప్ప మరెక్కడా బాంబులు వేసే అధికారం అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఇవ్వలేదని కెల్సాసిలోని అధ్యక్ష కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

తన అదేశాలను వియత్నామ్‌లోని సైనికాధికారులుఉల్లంఘించారనికూడా జాన్సన్ భావించడంలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దాడులవల్ల మామూలుప్రజలు మరణించినట్టు రక్షణశాఖ అంగీకరించడంతో వాషింగ్టన్‌లోని ప్రముఖులు తీవ్రంగా విమర్శించడాన్ని ప్రస్తావిస్తూ ఆప్రతినిధి పై విధంగా చెప్పారు.

## పాఠకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం న్యూస్‌ప్రింటు, ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగి పోయినందువల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయింది. తదనుగుణంగా వార్తా పత్రికలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ పత్రిక ముద్రణ జరుపవలసివస్తోంది. ఈ కారణాలవల్ల ప్రస్తుత "ఆంధ్రభూమి" ధర కొనసాగించడం దుస్తర మౌతున్నది.

అందువల్ల ది. 1-1-1967వ తేదీ నుండి "ఆంధ్రభూమి" ధర మామూలు రోజుల్లో 10 పైసలు, ఆదివారాలు 18 పైసలకు పెంచడమైనది. గనుక ది. 1-1-67వ తేదీ నుండి చందారేట్లు ఈ దిగువ వివరించిన విధంగా ఉంటాయి:

### చందా వివరములు

| | ఏజంటు ద్వారా రు. | పోస్టు ద్వారా రు. | విమానం ద్వారా రు |
|---|---|---|---|
| నెలకు | 3-30 | — | — |
| మూడు నెలలకు | 10-00 | 11-50 | 13-25 |
| అర్ధ సంవత్సరానికి | 20-00 | 22-50 | 26-00 |
| సంవత్సరానికి | 40-00 | 44-00 | 50-00 |

పై చందా రేట్లు ది. 31-12-66వ తేదీలోగా మా వద్ద చందాదారులుగా నమోదు అయినవారికి మాత్రం వర్తించవు

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు

## కాంగ్రెస్ ఎన్నికల నిధికి రెండు లక్షల మేర పారితోషికుని విరాళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

కాంగ్రెసు పార్టీ ఎన్నికల నిధికిగాను బొంబాయి నుండి ఒక పారిశ్రామిక వేత్త కొన్ని రోజుల క్రితం రెండు లక్షల రూపాయలకు ఒక్క చెక్కు పంపినట్టు శ్రీ కామరాజ్ తెలిపారు.

పార్టీ ఎన్నికల నిధి సేకరణ గురించి ప్రశ్నించగా కాంగ్రెస్‌కు ఈ సారి పెద్దగా డబ్బు రావడం లేదనీ, రెండు రోజుల క్రితం మాత్రం రెండు లక్షల రూపాయలకు బొంబాయి నుండి చెక్కు వచ్చినదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కామరాజ్ సమాధానమిచ్చారు.

## ఎన్ క్రుమాను పట్టిస్తే 28వేల డాలర్లు బహుమతి

ఘనా పోలీసులశాఖ ప్రకటన

ఆక్రా, డిసెంబర్ 29 (ఎ. పి.)

ఘనామాజీ అధ్యక్షుడు ఎన్‌క్రుమాను ఆయన పెంట ఉన్నముగ్గురు సెక్యూరిటీ అఫీసర్లను ప్రాణాలతో పట్టిఇచ్చినా, ఒకవేళ మరణిస్తే మృత కళేబరాలను అప్పగించిన 28వేలడాలర్ల బహుమతి ఇవ్వగలమని ఘనా పోలీసుశాఖ ప్రకటించినది.

ఎన్‌క్రుమా, అతడిఅనుయాయులు ముగ్గురిపైన క్షుద్ర హత్యా ప్రయత్నాలు అభియోగాలు ఉన్నాయి.

ఎన్‌క్రుమా ఇప్పుడు కొనాక్రీ (గినీ)లో ఉన్నారు.

## గోవాలో ఎన్నికలు వాయిదా వేయాలని కాకోద్కర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 పిటిఐ

గోవా భవితవ్యాన్ని నిర్ణయించే నిమిత్త ప్రజాభిప్రాయసేకరణకు ఎన్నికలు జరిపే కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ప్రధానికి గోవా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోద్కర్ విజ్ఞప్తి చేసారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆ ఎన్నికలు జరుగుతాయా అనే విషయం తమకు అనుమానంగా ఉన్నదని ఆయన చెప్పారు.

## చైనా నుండి రష్యా నౌక బహిష్కరణ

టోక్యో, డిసెంబర్ 29 (ఎ. పి.)

హార్బర్‌లో పాటింపవలసిన నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా సోవియట్ నౌక నొగదానిని తమ జలాల నుండి వెళ్ళిపోవలసినదిగా చైనా ఉత్తర్వు చేసింది.

ఓడ రేవువద్ద జరిగిన సంఘటనను పురస్కరించుకొని చైనా అవిధంగా ఉత్తర్వుచేసిట్టు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది చైనా సార్వభౌమాధికారాలకు భంగం కలిగించేరీతిలో కూడా అనౌకాధికారులు ప్రవర్తించారు. ఎస్. ఎస్. జాగోరొస్కి-అనే ఆనౌకకు అధికారియైన కెప్టెన్ నార్మోవ్‌ను అచాంఛనీయమైన వ్యక్తిగా ప్రకటించారు. ఆ అధికారి వెంటనే చైనా వదలి వెళ్ళిపోవాలని, చైనాకు చెందిన ఏరేవులోనూ అతను ఇక ప్రవేశించరాదని ఉత్తర్వులో పేర్కొన్నట్టు నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

## దక్షిణాది రాష్ట్రాలలో వచ్చేనెల ప్రధానిపర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ.)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వచ్చేనెల 6వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మద్రాసీ రాష్ట్రంలో పర్యటిస్తారు.

మద్రాస్, తిరుచ్చి, తంజావూరు, మదురై, ఉదకమండలం, కోయంబత్తూర్ పట్టణాలను ఆమె సందర్శిస్తారు.

వచ్చే నెల 9వ తేదీనుండి 11వ తేదీ వరకు మైసూర్ రాష్ట్రంలోనూ, 12 నుండి 14వ తేదీ వరకు కేరళలోను, 15వ తేదీ, 15వ తేదీలలో ఆంధ్ర ప్రదేశ్‌లోనూ పర్యటించి జనవరి 17వ తేదీకి ఢిల్లీ చేరుకుంటారు.

వచ్చే నెల 18వ తేదీ, 19వ తేదీలలో ఆమె రాజస్తాన్‌లో పర్యటిస్తారు.

## ఫిబ్రవరిలో కొసిగిన్ బ్రిటన్ పర్యటన

లండన్, డిసెంబర్ 29 (ఎ. పి.)

వచ్చే ఫిబ్రవరిలో సోవియట్ ప్రధాని కొసిగిన్ బ్రిటన్‌ను సందర్శిస్తారు. బ్రిటన్‌లో ఆయన వారం రోజుల పాటు ఉంటారు.

లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం జనవరిలోనే కొసిగిన్ బ్రిటన్‌లో పర్యటించ వలసి యున్నది. యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాకాంక్షాలను పరిశీలించే నిమిత్తం విల్సన్ ఆ దేశాలలో పర్యటించనున్నందున కొసిగిన్ పర్యటన కొన్ని రోజులపాటు చాయిదా పడింది.

ఇప్పుడు నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఫిబ్రవరి 6వ తేదీన కొసిగిన్ లండన్ వస్తారు. తిరిగి 13వ తేదీన స్వదేశం పయనమై వెళ్ళారు.

## పాకిస్తాన్ జలపరిధి 12 మైళ్ళకు విస్తరణ

రావల్పిండి, డిసెంబర్ 29 (రాయిటర్)

పాకిస్తాన్ జలపరిధిని మూడు మైళ్ళ నుండి 12 మైళ్ళ వరకూ విస్తరింప చేసినట్లు అయూబ్ ఖాన్ నిన్న ఒక ప్రకటన చేశారు.

# యూనివర్సిటీ విద్యకై ఇంగ్లీషు భాషా బోధన ఆవశ్యకత

## ఉపాధ్యాయులమహాసభలో ప్రధానన్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

భారతదేశంలో ఇంగ్లీషు భాషతిరోగమన మార్గంలో ఉన్నదని కొందరువాదిస్తున్న ప్పటికీ ప్రత్యేకంగా ఇంగ్లీషు భాషాధ్యాపకులకు, ఈభాషలో పరిణత ప్రజ్ఞగలవారికి మాత్రం ఇంగ్లీషు భాష పట్లగల అసక్తి లత్యధికం.

ఇంగ్లీషు భాషాధ్యయన భారతీయ సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అఖిల భారత ఇంగ్లీషు ఉపాధ్యాయుల 17వ సమావేశపు ప్రారంభసభను ఈ విషయాన్ని స్పోరకం చేసింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి మూడురోజుల పాటుజరిగే సమావేశం ప్రారంభిస్తూ, న్యాయస్థానములలో అమలులోనున్న ట్టి, రాజ్యాంగరచనా విధానానికి తోడ్పడినట్టి ఇంగ్లీషునకు భాషా సమాభాషా ప్రతిపత్తిని ఇవ్వడం సముచితమని వక్కాణించారు.

ఒక భాషాస్థానంలో వేరొక భాషను ప్రవేశపెట్టడం సుకరమైన విధానం కాదని ప్రధానన్యాయమూర్తి చెప్పారు. "ఇంగ్లీషు భాషా ప్రమాణాలు క్షీణించడం మనం సహించరాని విషయం ఇతర ప్రపంచంతో మన సంబంధాలను పన్ని హితవరచడానికి, విజ్ఞానం విదేశీ భాషకంటెను, ఇంగ్లీషు భాష మనకు లెస్సగా తోడ్పడింది" భారత దేశం ఇంగ్లీషుభాష ద్వారా మాత్రమే స్వీయ సిద్ధాంతాలను, విధానాలను ప్రపంచ దేశాల ఆమోదం పొందడానికి అనుగుణమైన విధంగా ప్రదర్శించగలదని, అంతర్జాతీయ రంగంలో భారత దేశ ప్రతిష్ట ప్రతిబింబించగలదని ప్రధాన న్యాయ మూర్తి అభిప్రాయ పడ్డారు.

అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను పెంపొందించడానికి ఇంగ్లీషుభాషతోడ్పడుతుంది. భారతీయ పండితులు శాస్త్ర జ్ఞులు, అభివృద్ధిచెందిన దేశాల సాంకేతిక విజ్ఞానాన్ని అవగాహన జేసుకోవడానికి దోహదంకలుగుతుందని ఆయనచెప్పారు.

కాని, ఒకేభారతీయభాషను ఉమ్మడి భాషగా నిర్ణయించుకోవడంవల్ల ఇన్ని ప్రయోజనాలను సాధించడం సాధ్యం కాదా అనేప్రశ్న ఉత్పన్నంకావచ్చును. దేశంలోని కోట్లాది ప్రజలు యెదుర్కొంటున్న దుర్భర ఆహార కొరతను నివారించడానికి సుదృఢ దీక్షతో కృషిజేస్తూ, ఏక కాలంలో తీవ్రమన్నను పరిష్కరించడానికి పూనుకోవడంసాధ్యం పడుతుందా అని ఆయన అన్నారు.

పరిపాలనా యంత్రాంగంతోను, విద్యావిధానంతోను పెరవడిపోయిన ఒక భాషను తొలగించి దాని స్థానంలో వేరొక భాషను ప్రవేశపెట్టినప్పుడు ప్రాథమిక దశలో పెక్కు ఇబ్బందులను యెదుర్కొనవలసివస్తుంది. మన గ్రంథకర్తలు అనువాదములు చేయడానికి పూనుకోవలసి వస్తుంది. ఇటువంటి బహుత్తర కృషి వల్ల ఆశించదగిన ప్రయోజనాలు కంటె అనర్థకాలే యెక్కువగా సంప్రాప్తిస్తాయి.

ఇంగ్లీషు భాషను భవిష్యత్కాలంలో నైనా విదేశీ భాషాస్థాయికి మార్చి నట్టయితే విశ్వవిద్యాలయ విద్యాబోధనా విధానం ప్రధానమైన మార్పు రావలసినుంటుంది. భారతదేశంలో ఇంగ్లీషు భాషను ప్రవేశపెట్టడంవల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాలను ప్రధానన్యాయమూర్తి ప్రసీఫిస్తూ ఇంగ్లీషు భాషాధ్యాపనవల్లనే దేశప్రజలకు స్వాతంత్ర్యం సంపాదించుకోవాలనే కాంక్ష ప్రబలిందని చెప్పారు. భారతీయ న్యాయశాఖలో ఇంగ్లీషు భాషా ప్రాధాన్యం కొలది పెట్టదానిది.

ప్రివి కౌన్సిల్ న్యాయమూర్తులు, కొందరు భారతీయ న్యాయమూర్తులు, హైకోర్టులలోను సుప్రీం కోర్టులలోను చెప్పిన తీర్పులు ఉత్తమ భాషానైపుణ్యానికి న్యాయశాస్త్ర ప్రతిభకి గీటురాళ్ళని ప్రధానన్యాయమూర్తి వక్కాణించారు.

శాస్త్రజ్ఞులు, పాహితీ వేత్తలమధ్య ప్రబలమౌతున్న అఖాతానికి ప్రధాన న్యాయమూర్తి విచారం వెలిబుచ్చుతూ, శాస్త్రజ్ఞులు భాషా విషయాలపట్ల కూడా శ్రద్ధవహించాలని, పాహితీ

(మిగతా 6 వ పేజీలో)

## చైనా రక్షణ మంత్రి అరెస్టు

మాస్కో, డిసెంబర్ 29 (ఎ. ఎఫ్. పి.)

చైనా మాజీరక్షణ మంత్రి మార్షల్ పెంగ్‌టె-హువయిను రెడ్‌గార్డులు ఈ నెల 24వ తేదీన అరెస్టు చేసినట్టు సోవియటు వార్తాసంస్థ "టాస్" నిన్న ప్రకటించినది.

1959 సెప్టెంబర్ వరకు రక్షణ మంత్రిగా పని చేసిన పెంగ్‌టె-హువయిను సూచాన్ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన చెంగ్‌టూలోని ఇన్‌స్టిట్యూటులో రెడ్‌గార్డులు అరెస్టుచేసారని రెడ్ గార్డులు ప్రచురిస్తున్న రెడ్ స్టార్ "పత్రిక ప్రకటించినదని టాస్ వార్తాసంస్థ పెకింగు విలేకరి తెలియ చేసారు.

## చిలీ భూకంపంలో తీవ్ర నష్టం

శాంటియాగో, (చిలీ) డిసెంబర్ 29(ఎపి)

చిలీ ఉత్తర ప్రాంతంలో నిన్న తీవ్రమైన భూకంపం సంభవించింది. రేసు పట్టణమైన శాల్తాల్‌లో 9 శాతం వరకూ ఇళ్ళు ధ్వంసమైనాయని అధికారులు చెప్పారు.

ఆ పట్టణంలో ఒక ఇంటి గోడ కూలి తొమ్మిది సంవత్సరాల బాలుడు మరణించాడు మరి ముగ్గురు గాయపడ్డారు.

# సంత్ ఫతేసింగ్‌కు ఎట్టిహామీ ఇవ్వలేదు

## పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రులు కేంద్ర పత్రినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి. టి. ఐ, యు ఎన్. ఐ)

నిరాహారదీక్ష, ఆత్మాహుతి సంకల్పం విరమణకు ముందు. సంత్ ఫతేసింగ్‌కు, ఆయన కోర్కెలవిషయంమై "లిఖిత పూర్వకంగా లేక నోటిమాట ద్వారా" ఎట్టి హామీఇవ్వటం జరుగలేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ముసాఫిర్, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ వి. డి. శర్మ, కేంద్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడు స్పష్టీకరించారు.

లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ అమృత్‌సర్ చర్చలలో సంత్‌ఫతేసింగ్‌కు ఇచ్చిన హామీలను గురించి తనకు తెలియదని శ్రీ ముసాఫిర్ నేడు చండీగఢ్‌లో ప్రకటించారు.

సంత్ ఫతేసింగ్ కోర్కెలను అంగీకరిస్తామని ప్రభుత్వం ఎట్టి హామీని ఆయనకు ఇవ్వలేదని అధికార ప్రతినిధి నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

నిరాహారదీక్షకు కారణమైన తన కోరికలన్ని టినీతీరుస్తామనిలిఖితపూర్వకమైన హామీలను పొందినట్లుగా సంత్ ఫతేసింగ్‌చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ కేంద్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి పై విధంగా అన్నారు. అయితే సంత్ ఫతేసింగ్ తనకు ఆ హామీ ఇచ్చిన దెవరో పేర్కొనలేదు

అధికారప్రతినిధి యీలా స్పష్టీకరించారు:-

"వివాదాస్పద విషయాలలో చేసిన్ పలావాదివిధంగా నిర్ణయించటం జరుగుచుందని వేరుగాకాని, పరోక్షంగా మరెవరిద్వారాహైనా కాని, నోటిమాట ద్వారా కాని లేక లిఖితపూర్వకంగా కాని కేంద్రప్రభుత్వం ఎట్టిహామీని ఇవ్వలేదు.ప్రభుత్వం ఎట్టినిర్ణయానికికాలేదు. లోగడ ప్రకటించిన విధానాన్ని అమలు రించటం జరుగుతుంది."

## లిఖితపూర్వక హామీ ఇవ్వలేదని హుకుమ్‌సింగ్ ప్రకటన

సంత్‌ఫతేసింగ్‌కు లిఖితపూర్వకంగా కాకెట్టి హామీ ఇవ్వలేదని లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ నేడిక్కడ స్పష్టీకరించారు.

సంత్‌కు అట్టి హామీ ఎవరిచ్చారో కూడా తనకు తెలియదనీ, అమృతసర్‌లో తాను జరిపిన చర్చలలో అట్టి ప్రస్తావనే రాలేదని శ్రీ హుకుమ్‌సింగ్ ప్రకటించారు.

## ఎట్టి హామీలు ఇవ్వలేదని హర్యానా ముఖ్యమంత్రి ప్రకటన

కేంద్ర ప్రభుత్వంలోని అత్యున్న కాధికార వర్గాలలో విచారించగా, చండీగఢ్, ఢిల్లీకాడామ్ పంజాబ్‌కే దత్తమౌతాయని సంత్‌ఫతేసింగ్‌కు ఎట్టి "వాగ్దానంలేక హామీ" ఇవ్వడం జరుగలేదని హర్యానా ముఖ్యమంత్రి

(మిగతా 6వ పేజీలో)

# తిరుగుబాటు కాంగ్రెస్ వాదులతో రాజస్థాన్‌లో జనతాపార్టీ ఏర్పాటు

## కాంగ్రెస్‌ను ఓడించడమే కర్తవ్యమని అధ్యక్షుని ప్రకటన: పతిపక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు యత్నం

జైపూర్, డిసెంబర్ 29 పిటిఐ

రాజస్థాన్‌లోని తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు పార్టీ నుండి వైదొలగి శ్రీ రామ్‌కరణ్ జోషి అధ్యక్షతన "జనతాపార్టీ" అనేదానిని ఏర్పాటు చేసుకున్నారు.

శ్రీ దౌలత్‌రామ్ శరణ్ కార్యదర్శిగా ఉండే ఆ కొత్త పార్టీ వర్కింగ్ మిటీ సభ్యులుగా ఈ కింది వారు ఉంటారు.

శ్రీ యుతులు కుంభరామ్‌ఆర్య, హరిశ్చంద్ర, మోతీలాల్ చౌదరి భైరాన్‌సింగ్, హజారీలాల్ శర్మ, బలవంత్‌సింగ్ మెహతా, హరిలాల్ సింగ్, బద్రిప్రసాద్ గుప్తా, బహదూర్ సింగ్, బద్రినారాయణ్ సొధాని, శ్రీ పతి కమల జెనివాల్.

పార్టీ కోశాధికారిగా శ్రీ రాఫ్ రతన్ కోచర్ నియామకమైనారు.

నిష్పాక్షికంగానూ, సమర్థవంతంగానూ వ్యవహరించగల ప్రభుత్వాన్ని పర్చాటు చేసే ఉద్దేశ్యంతో కొత్త పార్టీని పర్చాటు చేశామని శ్రీ జోషి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ చెప్పారు.

దోపిడీ లూపులేని వ్యవస్థను పర్చాటు చేయడానికి కూడా పార్టీ కృషి చేస్తుంది. అద్య సాధనా కృషిలో భాగంగా రాజస్థాన్‌లోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదింపడం పార్టీ నిర్వర్తించ తలచిన మౌలిక కర్తవ్యం సుఖాడియా మంత్రివర్గం దుష్పరిపాలనకు నిలయమైనదనీ అక్రమాలకు పాల్పడినదనీ ఆయన ఆరోపించారు.

ఎన్నికల సర్దుబాట్లకై స్వతంత్రపార్టీ నాయకులు మహారాణీ గాయత్రిదేవి తోటీ, జనసంఘ్ అధ్యక్షుడు (శ్రీ సతీష్ చంద్ర అగర్‌వాల్ తోటీ ఎస్. ఎస్. పి రాష్ట్రశాఖ అధ్యక్షుడు (శ్రీ ఆదిత్యేంద్ర) తోటీ శ్రీ జోషి చర్చలు జరిపారు. అతివాద, మితవాద కమ్యూనిస్టు నాయకులతోకూడా ఆయన చర్చలు జరిపారు ఎన్నికల సర్దుబాట్ల గురించి అన్ని ప్రతిపక్షపార్టీలూ చర్చలుజరిపే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు. విజయావకాశాలుకల అభ్యర్థికే నిలబెట్టాలని, ఎన్నికైన అభ్యర్థి తిరిగి కాంగ్రెసులో చేరకుండా ఉండాలనే రెండు షరతులు విధించినట్టుకూడా ఆయన తెలిపారు.

కాంగ్రెస్ తయారయింది. ప్రజలకు ఆపార్టీ ప్రాతినిధ్యం వహించేదశ దాటిపోయింది. పవిధంగానైనా అధికారం నిలబెట్టుకోవాలనేదే నేటి భారతీయాధ్యేయమని ఆయన విమర్శించారు.

నేటి భారతీయా రూపొందించిన అభ్యర్థుల జాబితాను ఆమోదించడంద్వారా కాంగ్రెసు అధిష్టానవర్గం కూడా తన అసమర్థతను రుజువుపరచుకున్నదని నెహ్రూ కాలంలో అయితే ఆనినీతి ఆరోపణలను పరిశీలించడమనేది ఉండేది. 1962కు పూర్వం రాజస్థాన్ మంత్రులలో కూడా కొంతమందికి కాంగ్రెసు టిక్కెట్లు నిరాకరించారు. కేంద్రమంత్రి వర్గంనుండి శ్రీ నందాను తొలగించడం. శ్రీ మీనన్‌కు టిక్కట్టు ఇవ్వకపోవడం చూస్తే కాంగ్రెసు అధిష్టానవర్గం ఎటు పయనిస్తున్నదో తోచడంలేదని ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో ఎవరు అధికారంలోకి వస్తారనే దానినిగురించి తాను కాదపడడంలేదనీ, కాంగ్రెసును గద్దెదింపడమనేదే తమ ధ్యేయమనీ శ్రీ జోషి చెప్పారు.

తిరుగుబాటు వర్గానికి చెందిన లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సభ్యులు 20 మంది తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వాలనినిర్ణయించుకొన్నారు

కాంగ్రెసుపార్టీ నుండి వైదొలగి నట్టు స్పీకర్‌కు తెలుపుతారు. త్వరలో మరి పదిమంది రాజీనామా చేస్తారని శ్రీ జోషి చెప్పారు.

కాంగ్రెసు పార్టీ నుండి ఈ వర్గం వైదొలగడంతో 178 మంది సభ్యులు కల శాసన సభలో కాంగ్రెసు పార్టీ వారు ఇక 84 మంది మాత్రమే ఉంటారు.

పార్టీనుండి వైదొలగిన 25 మంది శాసన సభ్యులకు 12 మందికి కాంగ్రెసు టిక్కెట్లు తిరిగి లభించాయి.

అయితే ఇప్పుడు ఆ స్థానాలలో ఎవరికి కాంగ్రెసు అభ్యర్థిత్వం ఇవ్వాలనే విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నిర్ణయిస్తారు. ఉపచార సౌదస తెడికల్లా జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ అధ్యక్షునికి పంపుతారు.

# జాంబియా సరిహద్దు గ్రామాలపైపోర్చుగీస్ సైనికుల దాడి

## లిస్బన్ చర్యల ప్రతిఘటనకు సైనికుల తరలింపు

లుసాకా, డిసెంబర్ 29 (రాయిటర్)

పోర్చుగీసు సైనికులు రాడి చేసిన సరిహద్దు గ్రామాలకు జాంబియా తన సేనలను తరలించింది.

అంగోలా సరిహద్దులలో కల జాంబియా గ్రామాలపై పోర్చుగీస్ సైనికులు దాడి చేసి ఇద్దరిని కాల్చి చంపారని అధికారులు నిన్న ఒక ప్రకటన చేసారు.

ఆ గ్రామాలకు సైనికులను ఎంత మందిని పంపినదీ మాత్రం అధికారులు తెలుపలేదు.

పోర్చుగీసు సైనికులు దాడులు ఆరవడానికి తీవ్రమైన విషయంగా పరిగడిస్తే ఇక ఆ చర్యలను సాగనివ్వరాదని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితులలోనూ సరిహద్దులను రక్షించవలసినదనీ జాంబియా సార్వభౌమాధికారాలకు భంగం కలిగించే వారిని కఠినంగా శిక్షించవలసినదనీ సైనికులను ప్రభుత్వం ఆదేశించింది.

యువ జనవరి సంచిక తప్పక చదవండి
ఇందులో

* గుర్రపు కళ్ళెం అను మరిడీ మహాలక్ష్మి కథ లేక గోవులొస్తున్నాయి జాగ్రత్త!
* వాళ్ళ మధ్య వంతెన
* అజ్ఞానం
* సంధ్యారాల్సిన ఎర్రరేఖలు
* దొంగబుద్ధి
* వీడ్కోలు (పెద్దకథ) రవీంద్రనాథ్ టాగూర్
* ఇదేనా న్యాయం (నవల) శ్రీమతి ముప్పాళ్ళ రంగనాయకమ్మ
* చక్రవాకం (సీరియల్) శ్రీమతి కొసల్యాదేవి

ఇంకా కార్టూనులు-వర్ణచిత్రాలు, మొదలైన వెన్నో ఆకర్షణలు—

యువ పోస్టు బాక్సు నెం. 216—హైదరాబాద్—1

## పంచాంగం

**శుక్రవారం, డిసెంబర్ 30**

స్వస్తిశ్రీ చాంద్రమాన పరాభవనామ సంవత్సర మార్గశిర కృష్ణ తదియ సాయంత్రం గం 5-44 నిమిల వరకు తదుపరి చవితి పుష్యమి రాత్రి గం 10-30 నిమిల వరకు తర్వాత ఆశ్లేష వర్జ్యం రాత్రి గం 10-28 నిమిల నుండి గం 11-58 వరకు.

ఉదయం మధ్యాహ్న సమయములు వ్యాపార సంబంధ విషయములకూ. స్నేక్యులేషన్ కూ. కిరాణారంగ సంబంధ విషయములకూ, గృహావసతి యందు మార్పులకుకోర్టులకూ. ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

"... ...రాజ్యమను మహీభూతంబు
సోకినప్పు డెట్టి సుజనులకును
లేని వికృతదనము లేని మూగదనంబు వచ్చు"
—పింగళి సూరన


# ఆంధ్రభూమి

**శుక్రవారం, 30 డిసెంబర్ 66**


## వికిరమైన స్వరమేళ-[4]

మన దేశంలో వారికేగాక విదేశాలవారికి కూడా స్పుటంగా కనిపిస్తున్న కొత్త పరిణామమొకటి ఎన్నికలముందు తలెత్తింది. విదేశాల వారికి ప్రత్యక్ష సంబంధంగాని. దానివల్ల యిబ్బందిగాని లేదుగనుక ఆసక్తితో తిలకిస్తున్నారు మనకది ఆందోళన కలిగించే సమస్య. ఇంచుమించు ప్రతిరాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీలో ముఠా తగాయిదాలు భీషణంగా తయారై పరాకాష్ఠనందుకున్నాయి.

కాంగ్రెస్‌లో ముఠాతగాయిదాలు కొత్త కాదనీ, ఏనాటి నుండో—స్వాతంత్ర్యానికి పూర్వం నుండీ ఉంటూ వస్తున్నాయనీ కొందరు వ్యాఖ్యాతలు సోపపత్తికంగా నిరూపిస్తున్నారు. అంతవరకూ నిజం. కాబట్టి ఆందోళన చెందనక్కర్ల లేదనీ, అవి హానికరం కాదనీ వ్యాఖ్యాతలు ఇస్తున్న అభయం మాత్రం నరికాదు. కాలం మారింది; పరిస్థితులు మారాయి; కాంగ్రెస్ పార్టీ భూమిక మారింది. వీటిని లెక్కలోకి తీసుకోకండా కేవలం ఒక్క అంశాన్నే తీసుకుని వ్యాఖ్యాతలు తీర్పు చెప్పడం ప్రాజ్ఞత కానేరదు.

అలనాడు ముఠాలుండేవంటే అవి పార్టీని తప్ప మొత్తం సమాజాన్ని బాధించేవి కాదు. ఇవాళ పరిస్థితి వేరు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ ఎక్కడికక్కడ అంతఃకలహాలతో తల మునకలవుతున్నదంటే, దేశభవిష్యత్తు గాయపడి తీరుతుంది. ఈ అంతఃకలహాలు, భీషణ సంగ్రామాలు, మొత్తం సమాజాన్ని సంక్షోభితం చేస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని కలుషితపరుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో యించుమించు రెండు ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నా అతిశయోక్తి కాదు. ప్రభుత్వోద్యోగులకు ఒకరకంగా యిది ఆటవిడుపు సమయం. నిర్దిష్టమైన సూత్రాలను, చట్టాలను అనుసరించి నిష్పాక్షికంగా వ్యవహరించడం కాక అధికారంలో ఉన్న రాజకీయాధినేతల ఛత్రచ్ఛాయను అండగా తీసుకుని అటోయిటో చేరి అధినేతల అభీష్టానుసారంగా వ్యవహరిస్తే చివరకు వచ్చే ఫలితాలేమిటి?

రాజకీయ నేతలకు దూరదృష్టి ఉండిడు; ప్రభుత్వ యంత్రాంగం కలుషితమవుతున్నదనే బాధ ఉండదు తాత్కాలికంగా వాళ్ల పబ్బం గడిస్తే అంతే చాలు. తమలో తమకు ఎన్ని కుమ్ములాటలున్నా, ప్రభుత్వ యంత్రాంగాన్ని మాత్రం తమ విభేదాలకు దూరంగా ఉంచాలనే నిగ్రహాన్ని అధికార పార్టీ ఏనాడో కోల్పోయింది. తమ అవసరాలకు అనువుగా యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడం నానాటికీ ఎక్కువవుతున్నది. పైకి ఎన్ని నీతులు వల్లించినా, ఆచరణలో జరుగుతున్న దేమిటో అందరికీ తెలుసు.

ఇదొక హానికర పరిణామం. తత్ఫలితంగా ఉద్యోగులు తమ కర్తవ్యాన్ని నిర్భయంగా నిర్వహించడానికి బదులు తమ రాజకీయనేతలను సంతృప్తిపరచడమొక్కటే ధ్యేయంగా పెట్టుకుంటారు. ఆ చాకచక్యం లేనివారు ఉత్సాహాన్ని కోల్పోయి ఎటు అడుగువేసినా ఎవరికి ఆగ్రహం వస్తుందోనని భయపడుతూ కాలక్షేపం చేస్తారు. ఈ రెండురకాల వారివల్లా ప్రజానీకానికి బాధ తప్ప మరొకటి ఉండదు.

ఇంకొక హానికర పరిణామం దేశవ్యాప్తంగా సుడిగాలివలె లేచి అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఇదివరకెన్నడూ లేనంతగా యివాళ అధికారపార్టీలో ముఠాతగాయిదాలు చెలరేగి రెండు విరుద్ధ పక్షాలవలె పరస్పరం సంఘర్షిస్తున్నాయి. అగ్రనాయకులనబడేవారు సైతం తమపార్టీ చిన్నాభిన్నమైనా సరే తమ కార్యక్రమాలే ముఖ్యంగా భావిస్తున్నారు. శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రవర్తనయే తీసుకుందాము, అంతటి పరోజ్ఞాన వృద్ధుడు, నిన్న మొన్నటి వరకూ కాంగ్రెస్ విధానాలను అహరహమూ సమర్థించిన మహనీయుడు. తాను కోరిన నియోజకవర్గం లభించకపోయేసరికి హఠాత్తుగా దుర్వాసుడై పార్టీ సభ్యత్వానికి రాజీనామా యివ్వడం పరమశోచనీయం కాదా? నాకు అన్యాయమే జరగవచ్చు. (అదివిూదాస్పదమే) అతే, ట్మో, క్రమశిక్షణ, పార్టీ నిర్ణయం పట్ల మన్న న— ప్తమైనాయి? ఇతరులరు మార్గదర్శిగా ఉండవలసిన అగ్ర నాయకుడు అంత ఉద్రోషంతో ప్రవర్తిస్తే—యింక క్రమశిక్షణ అనే పదానికి అర్థమేమిటి? నిస్పక్షపాతరకూ కాంగ్రెస్ పార్టీని సమర్థించి, మానుకోరిన నోట టిక్కెట్టు యివ్వకపోయేసరికి దమ్మిడికి కొరగాకండా బోయిందాఁ! తనకు నలేనే శ్రీ సంజీవరెడ్డి గారికి కూడా నియోజకవర్గం హరీంది. పార్టీ నిర్ణయాన్ని సంజీవరెడ్డిగారు శిరసావహించారుగాని ఆగ్రహంతో బయటికి పోయారా? అలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.

మన రాష్ట్రంలోని రెండు ముఠాలూ రెండు వేర్వేరు పార్టీలనుంచి వ్యవహరిస్తున్నాయి. వారు ఓడిపోవాలని వీరూ, వీరుఓడిపోవాలని వారూ బాహాటంగా ప్రకటిస్తున్నారు. అందరూ కాంగ్రెస్ వారేనన్న సంగతి మరచిపోయారు. కాంగ్రెస్ పార్టీ ఏమైనాసరే ప్రత్యర్థుల ముఠా మాత్రం గెలవకూడదు.

# రాజకీయ పర్యావలోకనం

## విదేశీ సైనిక స్థావరాలు శాంతికి ముప్పు

ప్రపంచంలో శాంతిని నెలకొల్పడమే నేడు మానవజాతి పరమ అవశ్యకత. అయినప్పటికీ మనకి శాంతి లభించకుండానే పోయింది. ఐక్యరాజ్యసమితి శాంతిని సాధిస్తుందని ప్రపంచమంతా ఆశలు పెట్టుకుంది. కాని అది వారి ఆశలను నెరవేర్చలేకపోయింది. ప్రపంచంలో అయుధాలపోటీ కొనసాగుతూనే వుంది. విదేశీ సైనిక స్థావరాలింకా తొలగింపబడలేదు అంతేగాక, పసిఫిక్ లోనూ, ఆసియాలోనూ కొత్త సైనిక స్థావరాలు నెలకొల్పబడుతున్నాయి. అయినప్పటికీ శాంతికోసం అన్వేషణ కూడా జరుగుతూనే వుంది.

ఐక్యరాజ్యసమితి 21వ సర్వప్రథమ సమావేశానికి "ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోని విదేశీ సైనిక స్థావరాలరద్దు" పై పోలియట్ ప్రతినిధివర్గం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది. ప్రత్యేకించి, ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఖండాలలోని స్వతంత్ర దేశాల భూభాగాలపై ఉన్న విదేశీ సైనిక స్థావరాలు వెంటనే తొలగింపబడాలనీ భవిష్యత్తులో వాటిని నెలకొల్పకూడదనీ, ఆ తీర్మానం ముసాయిదాలో పేర్కొనబడింది.

ఆ తీర్మానంలో అంత ఖచ్చితంగా చెప్పడమనేది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. విదేశీ భూభాగాలపైనున్న సైనిక స్థావరాలు, ఆదేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికీ, జాతీయ విమోచనోద్యమాన్ని అణచివేయడానికీ, కొత్తగా స్వాతంత్ర్యంపొందిన దేశాలపై దండయాత్రలు సాగించడానికీ వినియోగించబడుతున్నాయి.

విదేశాలలో అమెరికాకు 2200 విమాన, నౌకా, సైనిక స్థావరాలున్నాయి. వాటిలో అధికభాగం పసిఫిక్ ప్రాంతంలోనూ, ఉత్తర ఆఫ్రికాలోనూ, లాటిన్ అమెరికాలోనూ వున్నాయి. వాటన్నిటిలోనూ కలిపి దాదాపు 10 లక్షల సైనికులున్నారు. నేడు అమెరికన్ యుద్ధ కార్యాలయం చేతిలోవున్న 14 400 యుద్ధ విమానాలలోనూ మూడోవంతు విమానాలు యిదేశీ సైనిక స్థావరాలలో పనిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఆసియాలో అమెరికాకు ఎక్కువ సైనిక స్థావరాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి జపాన్‌లోనూ, రియుక్యు ద్వీప సముదాయంలోనూ, దక్షిణ కొరియాలోనూ, తైవాన్‌లోనూ, ఫిలిప్పీన్ దీవులలోనూ, దక్షిణ వియత్‌నామ్‌లోనూ, థాయ్‌లాండ్‌లోనూ వున్నాయి. అమెరికా ఇటీవల, కారొలైన్స్, మారియానా, మార్షల్ దీవులలోనున్న తన స్థావరాలను బాగా బలపర్చింది.

అమెరికన్ వ్యూహాత్మక విమాన బలానికి చెందిన 8వడివిజన్ గామ్ దీవిలో దక్షిణ వియత్‌నామ్‌పైన విమానదాడులు జరుగుతున్నాయి.

లాటిన్ అమెరికా విషయం కూడ ఉల్లేఖించ చేయతగినదికాదు. అక్కడ కూడ అమెరికా అనేక పెద్ద సైనిక స్థావరాలను నెలకొల్పింది. వ్యూహాత్మక ప్రాంతాలలు విమానాలు టాంకర్ విమానాలు అక్కడ వుంచబడ్డాయి.

క్యూబాలోని గాంటనామో నౌకా స్థావరానికి అమెరికన్ యుద్ధ కార్యాలయం చారు ఒక ప్రత్యేక పనివిధ్ధారు. క్యూబా ప్రజా రిపబ్లిక్ పై కవ్వింపు చర్యలు గావించడానికి గాంటనామో నౌకా స్థావరం వినియోగింపబడుతోంది.

విదేశాలలో సైనిక స్థావరాలను నెలకొల్పడంలో బ్రిటను కూడ అమెరికాకు తీసిపోవడం లేదు. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో తన సైనిక స్థావరాలను నెలకొల్పుతోంది.

### బ్రిటన్ పాత్ర:

సూయెజ్ కాలువకు తూర్పునతాను అవలంభించే విధానంపట్ల బ్రిటన్ పునరాలోచిస్తోంది. తనపాత స్థావరాలనుండి ఉపసంహరించిన దళచుకొనక పోవడమేగాక, వాటిని మరింత పటిష్ఠం చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఉదాహరణకు దక్షిణ అరేబియాలో తన స్థావరాన్ని బలపర్చుకుంటోంది. సింగపూర్‌లో నూతన విమాన స్థావరాలను నిర్మించుతోంది. ఎడెన్ స్థావరం. అరేబియన్ ద్వీపకల్పంలో బ్రిటిష్ "ప్రయోజనాలను" కాపాడుతుందని భావింపబడుతోంది. అయినప్పటికీ ఏడెన్‌లో బ్రిటిష్ సైనిక స్థావరానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమం ఎక్కువ అవుతోంది. దాని పలితంగా 1968 తరువాత బ్రిటన్ తనస్థావరాన్ని ఏడెన్ నుంచి ఎత్తివేసి బహ్రెయిన్ దీవులలో పెట్టుకోవాలని నిశ్చయించవలసి వచ్చింది

## కల్నల్ వి. మొచలోవ్

(సోవియట్ వార్తాసంస్థనైనికపరిశీలకుడు)

పుంచబడింది. ఈ డివిజన్‌లో నున్న బి. 52 రకం భారీ బాంబరు విమానాలే దక్షిణ వియత్‌నామ్ జాతీయ విమోచన సమితిపై దాడులు జరుపుతున్నాయి. ఆ దివిలో రాకెట్ బాంబ్ ఖలాంతర్గములు కూడా పుంచబడ్డాయి.

### స్థావరాల విస్తరణ

అమెరికా విదేశాలలో నిర్మించిన 9 విమాన సైనిక స్థావరాలలోనూ,ఒక పూర్తి విమాన సైన్యం విభజింపబడి పుంచబడింది. అమెరికా ఆక్రమణ క్రిందనున్న ఒకినావా దివిలో స్థాపన వంతు ప్రదేశం విమానాశ్రయంగానూ, అణ్వాయుధాల గిడ్డంగిగానూ ఉపయోగింపబడుతోంది.

థాయ్‌లాండ్ క్రమంగా ఒక పెద్ద సైనిక దాడి కేంద్రంగా మార్చి వేయబడుతోంది. అక్కడ 14 వేల అమెరికన్ సైనికులు, అనేక వందల విమానాలు పుంచబడ్డాయి. ఈ స్థావరాల నుంచే ఉత్తర వియత్‌నామ్‌పైన,లావోస్‌పైన, దక్షిణ వియత్‌నామ్‌పైన విమానదాడులు జరుగుతున్నాయి.

## ప్రధాని ప్రసంగంతో నగరంలో కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం

హైదరాబాద్,డిసెంబర్ 28 ఎ.ఎన్.ఎస్.

నగరంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని వచ్చే జనవరి 3వ తేదీన గోపాలమహల్ స్టేడియంలో బహిరంగ సభలో ప్రధాని ప్రసంగంతో ప్రారంభిస్తారు.

నగర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం తైకొన్నది. ఎగువ సభ పభ్యుడు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రశీవత్ర రావు సమావేశానికి అధ్యక్షత వహించారు ఈ కార్యవర్గ సమావేశానికి నగరంలోని ఎమ్. ఎల్. ఏ. లు. ఎమ్. ఎల్. సి లు లోక్ సభ సభ్యులు హాజరైనారు

నగరంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం సమగ్రంగా జరగాలని ప్రతి మారుమూల ప్రాంతంలో కూడా సభలు సమావేశాలు ఏర్పాటుచేయాలని, ఇంటింటికి వెళ్లి ప్రజలనుకలిసి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను వివరించాలని, ఎన్నికల ప్రణాళికను నగరంలోని ప్రధానమైన వాడుక భాషలన్నిటిలోకి అనువదించి ప్రచురించాలని కార్యవర్గం నిర్ణయించింది

కార్యవర్గం ప్రజలనెదుర్కొంటున్న పెక్కు సమస్యలను ఉదాహరణకు రేషన్ ప్రాంతాలలో ప్రజల ఇబ్బందులు నిరుద్యోగం, నీటికొరత, మొదలగు వాటిని పరిశీలించి నిర్ణయాలు తైకొన్నారు

నగర కార్పొరేషన్‌లో కాంగ్రెస్ మెజారిటీపథం గనుక ప్రజలకు అదనపు సౌకర్యాలు కల్పించడానికి 150 నేల ఖర్చుతో ఒక దశల వారీ కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా అధికారులను నిర్దేశించారు. నగరంలోని అన్ని నియోజక వర్గాలలోను కాంగ్రెసు గెలుపొందగలదని శ్రీ ఎర్రం నిత్యనారాయణ తమ ప్రసంగంలో ఆశాభావాన్ని ప్రకటించారు.

## కేరళ ఎన్. జి. ఓ. ల పని నిలిపివేత

త్రివేండ్రం డిసెంబర్ 28

(యు.ఎన్.ఐ పి.టి.ఐ)

సచివాలయంలోని 70 మంది ఉద్యోగుల ప్రమోషన్ల చర్యను నిలిపివేయాలన్న వ్యతిరేకిస్తూ కేరళలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు యూనియన్‌కి చెందిన ఉద్యమకులు మధ్యాహ్నం పరకూ పని నిలిపివేసారు.

## టిక్కెట్లు తిరుగుళ్ళతో పూర్తికాగా కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం

న్యూఢిల్లీ డిసెంబర్ 29 (పిటిఐ)

రాబోయే ఎన్నికలకై కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తి కావడంతో, ఇటువైపు ఎన్నికల సంరంభం పార్టీ కేంద్రకార్యాలయాలనుండి నియోజక వర్గాలకు వ్యాపిస్తుంది.

గతరెండు నెలలనుండి అధికార పార్టీకి చెందిన కేంద్ర ఎలెక్షన్ కమిటీ బృహత్కృపిలో నిమగ్నమైంది. కాంగ్రెసు టిక్కెట్టుకై దరఖాస్తులను పంపుకొనిన వేలాది అభ్యర్థులు, వారిని సమర్థించే వత్తాసుదార్లు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చి కారతరాజధానీ నగరంలో దిడిదిశేశారు. 521 లోక్ సభ స్థానాలకు, 3,488 అసెంబ్లీ స్థానాలకు, వచ్చినవేలాది దరఖాస్తులను పరిశీలించి, వడపోతపోసి, కేంద్రీ ఎలెక్షన్ కమిటీ కాంగ్రెసు అభ్యర్థుల తుది జాబితాను నిర్ణయించవలసి ఉన్నది.

అతిథులుగా రాజధాని నగరానికి భారంతరంరాకపోకలు సాగిస్తున్న అసంఖ్యాక అభ్యర్థివర్గానికి దాదాపు అందరు మంత్రులు, పార్లమెంటులో కాంగ్రెసు సభ్యులు అతిథి సత్కారాలు జరుపుకున్నారు.

వివిధ పార్టీల నాయకుల ఆశీస్సులు పొందడానికి సూర్యోదయ కాలంనుండి, రాత్రిప్రొద్దుపోయే వరకుప్రజలుజట్లుగా విధులలో హాజరవిడిగా తిరుగుతూ పుండడం పర్వసామాన్యంగా కనిపించే దృశ్యం కొందరు అదృష్టవంతులు, దుమ్ముకొట్టు కొనినవారి సొంత మోటారుకార్లలోను లేక జీప్ కార్లలోను ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

మిగతా రవాణాసౌఖ్య నిర్వహించే బస్సులలో ప్రయాణంచేస్తున్నారు. మరికొందరు సుదూరప్రాంతాలకు కూడా పాదయాత్ర చేస్తున్నారు.

ఉత్తరప్రాంతంలోని శీతాకాలపు చలిని తట్టుకొనడానికి అలవాటుపడని దాడిచాతుర్యులు ఇక్కడగడ్డుడండానికి చాలాకాలం పడుతున్నారు. చితలప్రదేశంలో నివసించడానికి కాబలసిన ఉన్ని దుస్తులు, మొదలైన సామగ్రిలో అయత్నమైనవారు ఇక్కడికిరాలేదు. తమగృహ నిర్వహిస్తున్న అతిథులకోసం, ఒకమంత్రి భాదీభవన్ నుండ డజన్‌లసబ్బుల్లో ఉన్నికంబళ్ళు తెప్పించి సరఫరాచేశారు.

ముఖారాజకీయాలకు పేరుమోసి నట్టిమధుర ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ నుండిఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలనుండి ప్రజలుఅత్యధిక సంఖ్యలోవిచ్చారు బారు నివసించే ప్రాంతాలలో క్రొత్తగా టీ దుకాణాలు చిన్న హోటళ్ళు నెలసినాయి. సమీపంలో భోజనహోటళ్ళు చిన్న రెస్టారెంట్లు ముమ్మరంగా వ్యాపారం సాగిస్తున్నాయి.

ఉత్తరప్రదేశ్ దు చెందిన ఒక పార్లమెంటు సభ్యునిబంగాళా, హఠాత్తుగా ఒకరాత్రిపేళ ఎలెక్షన్ కార్యలయంగా మారింది. పైళ్ళు కుప్పలు గా పేరిపోయినాయి. టైపిస్టులు డజన్ల కొళ్ళతో కిరాయికి తెచ్చుకొనిన మెషిన్లపై రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. సావం, గృహయజమానియైన పార్లమెంటు సభ్యుడు, నగరంలోని ఒక హోటల్‌లోకి తగమకాం మార్చుకొన్నాడు.

పార్టీ టిక్కెట్టు ఎలా సంపాదించాలి అదృష్ట వశాత్తు పార్టీ టిక్కెట్టు లభిస్తే నియోజక వర్గం ఎలా ప్రచారం ప్రారంభించాలి? ఢిల్లీ నగరానికి పచ్చిన అతిథులు నలుగురు సమావేశమైనప్పుడు వారు ప్రధానంగా చర్చించే విషయాలు ఇవే. ఆత్మాహుతి చేసుకొంటూ మనే దెదరింపులు, నిరాహార దీక్షలు. కాటక పరిస్థితులు మొదలైన విషయాలు నాకిక ఎంతమాత్రం ఆసక్తిని కలిగించడం లేదు. రెండు రోజుల క్రితం అమృత్‌సర్ నుండి వార్తలపై ఢిల్లీ ప్రజలు ఆత్రంతో నిరీక్షించిన సందర్భంలో కూడా, ఎ. ఐ. సి. సి. యెదుట గుమికూడిన వేలాది ప్రజలలో ఏ ఒక్కరు కూడా ఈ విషయాన్ని పట్టించు కొన్నట్టు కనపడదు.

వ్యక్తిగా ప్రతినిధులలో ముఖ్యులు హఠాత్తుగా తిరిగివస్తున్న సమయాలలో కూడా, నగరానికి విచ్చేసిన అతిథులు ఎవరో ఒక ప్రత్యేకనాయకునికి సిఫార్సు చేయమని లేక ఒక వరతాన్ని ప్రారంభించమని వాగిని పెదించారు. నగరంలో దరఖాస్తులు ప్రాపే వారి కొరత లేదు. ఎ. ఐ. సి. సి. యెదుట చెక్కు మంది ప్రజు బిమన్‌లు ముందు పెట్టుకొని చూస్తూన్నారు.

టిక్కెట్టు ముంజూరు చేయడానికి సంబంధించిన తతంగ మంతా చాదాపు పూర్తి కావడం, ఈ శాఖకు సంబంధించిన పిబ్బంది ఇప్పుడు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోగలుగుతున్నారు.

**కాంగ్రెస్ విజయాన్ని ప్రజలు కాంక్షిస్తున్నారా లేదా అనేది వేరే విషయం. కాని, ఇదేమి నాయకత్వం. దేశాన్ని, ప్రజలను తమపార్టీని,-అన్నింటిని విస్మరించి చ్వేమొక్క ప్రధానంగా పెట్టుకున్న వెత్తందారులు విదేశీయుల పాలా సాన్ని కోల్పోవడం, స్వదేశీయులకు అందోళన కలిగించడం సహజమేగదా!**

## ఆసియా అభివృద్ధి బ్యాంకుకు అమెరికా తోడ్పాటు

వాషింగ్టన్ డిసెంబర్ 29

ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రారంభించడం, దానికి అమెరికా తోడ్పాటు వియత్నామ్ యుద్ధ అవసరాలు పెరుగుపున్నప్పటికీ, ఆసియా ప్రాంత అభివృద్ధికి అమెరికా భాగస్వామ్య పహించాలన జానికి అనుగుణంగా ఉన్నదని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఇటీవల ఒక సంపాదకీయంలో ప్రకటించింది.

వాషింగ్టన్ పోస్టు పత్రిక సంపాదకీయం పూర్తి ఇది.

"సంఘర్షణలలో నతమతమవుతున్న ప్రాంతాలలో అభివృద్ధి సులభ సాధ్యమైన పని గాదు. అభివృద్ధి కృషిలో పూర్తి విజయానికి శాంతి ఎంత్తైనా అవసరం. అయిత్తే శాంతి స్థాపన పూర్తి అయ్యేవరకుఆ కృషిఆగజాలికి వీలులేదు అని ప్రెసిడెంట్ జాన్సన్ 1965 ఏప్రిల్ 7వ తేదిన చెప్పారు. జాన్స్ హాప్కిన్స్ సంస్థలో చేసిన ప్రసంగంలో ప్రెసిడెంటు ఆసియాలో సహకార అభివృద్ధి పథకానికి అమెరికా భారీనహాయాన్ని వాగ్దానం చేశారు. ఈహామీని అమలులో పెట్టడానికి జాన్సన్ ప్రభుత్వం గత 18 మాసాలలో ముమ్మరంగా కృషిచేసింది డిసెంబరు 19వతేదిన మనిలాలోఆసియా అభివృద్ధి బ్యాంకుకు ప్రారంభోత్సవం జరగటం వియత్నామ్ యుద్ధం లో ఇబ్బంది కరమైన అవకాశాలు ఉన్నప్పటికీ ఆసియాలో దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా అమెరికా వ్యవహరిస్తున్న దనటానికి గొప్ప నిదర్శనం.

"అభివృద్ధి దౌత్యం" అన్న పదసృష్టికి కారకులైన ప్రపంచ బ్యాంకు పూర్వాధ్యక్షులు యూజిన్ బ్లాక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు స్థాపనకు దోహదమిచ్చిన ప్రారంభ చర్చలలో తన దౌత్య చతురతను వినియోగించి కృతకృత్యులు కాగల్గారు. ఈచర్చలలో శ్రీ బ్లాక్, ఈ బ్యాంకు పాలకవర్గంలోని అమెరికన్ ప్రతినిధి హెర్బర్ట్ దుగొరిఫ్ పాల్గొని పంధొమ్మిది మంది ఇతర రాజ్యాల ప్రతినిధులతో ఎంతో మెళకువతో, చాకచక్యంతో వ్యవహరించారు.

"చివరకు ఈ బ్యాంకు మూడుకోట్ల డాలర్లు అనుమతించబడిన పెట్టుబడితో పనిచేస్తుంది. ఈ పెట్టుబడిలో 65 శాతం ఆసియా దేశాల వారి హామిల (సబ్‌స్క్రైబ్) రూపంలో ఉంటుంది. ఇందులో జపాను వాటా 20 కోట్ల డాలర్లు. అమెరికా కూడా 20 కోట్ల డాలర్ల వాటాలు తీసుకొన్నది. అయితే ఈ అనుమతించబడిన పెట్టుబడిలో సగం మాత్రమే ప్రద్రవ్యరూపంలో ఈబ్యాంకులో పెట్టుబడులు పెడతారు. ఈ పెట్టుబడులను అయిదేళ్ల వాయిదాలలో చెల్లించుకోవచ్చు. 9 కోట్ల డాలర్ల పెట్టుబడితో ఈ బ్యాంకుకు ప్రారంభోత్సవం జరిగింది అయిదేళ్ల వాయిదాలలో అన్ని దేశాల హామీలు అమలులోకి వచ్చేటప్పటికి ఈ పెట్టుబడులు 50కోట్ల డాలర్లకు పెరుగుతాయి. ఇవిగాక "చెల్లించవలసిన మూలధనం" (కాలిబుల్ కాపిటల్) 50 కోట్ల డాలర్లు దాకా ఉన్నది. ఇంకా మెళకాంగ్ డెల్టావంటి పథకాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను ఏర్పాటు చేస్తారు. ఇలాంటి వాటికికూడా అమెరికా సహాయం లభిస్తుంది.

ఆసియాలో ఈ బ్యాంకుకు గొప్ప జాతీయపరిగణన లభించినది ఇందుకు రెండు మూల కారణాలున్నాయి. ఒకటి అభివృద్ధి చెందిన దేశాలన్నీకలిసి ఇందుకు కృషిచేయటం. రెండవది దీని నిర్వహణ అధికారులను ఆసియా దేశాల చేతుల్లోనే ఉండటం. సిద్ధాంత, భౌగోళిక అంశాలను అధిగమించి గొప్ప సహకారకృషిగా ఇది ఆసియా దేశాల సుస్థిరతకు అమూల్య భూమిక నిర్వహించగలదు. అయితే సోవియట్ రష్యా బల్గా, ప్రాస్సు ఈ బ్యాంకులో చేరడానికి నిరాకరించటం విచారకరమైన సంగతి. అయితే ముందుముందు ఆ దేశాల వైఖరిలో కూడా మార్పు రావచ్చు. అన్ని దేశాలను ఆకర్షించడానికి వీలుగా బ్యాంకు విధానాలను రూపొందించాలి. ఆ విధంగా వీలైతే కమ్యూనిస్టుదేశాలు కూడా ఈ బ్యాంకులో సభ్యత్వం కల్పించవచ్చు,

# ప్రజావాణి

## పంజగుట్ట ప్రాంతంలో పార సౌకర్యాలు

ఆర్యా!

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుచున్నది. కొత్తగా అనేక కాలనీలు, బస్తీలు ఏర్పడుచున్నాయి. అయితే జరిపరగకుండున్న బస్తీలలో బస్తీ చోట్ల సౌకర్యాలు సంతృప్తికరంగాలేవు ముఖ్యంగా మా పంజగుట్ట బస్తీలో ప్రజలకు సరియైన సదుపాయాలులేవు ఇక్కడ మూత్రశాలలులేవు. సరియైన డ్రైనేజీ లేదు. ఆటస్థలాలు మొదలగు నవి లేవు మురికికాలువలను ప్రతిరోజు పరిశుద్ధముచేయరు. అడుపల్ల మురికి కాలువలు దోమలకు ఆలవాలమైనాయి. ప్రజల ఆరోగ్యానికిఇది ఎతమాత్రమో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

మూత్రశాలల నిర్మాణం, ఉద్యానవనం, లైబ్రరీ ఏర్పాటుకోసం ఎన్ని సార్లు అధికారులకు విజ్ఞప్తిచేసినా ఇంతవరకు ఫలితంలేదు, మునిసిపల్ ఎన్నికల సమయంలో ఓట్లప్రజలకు అదిచేస్తామని ఇదిచేస్తామని శుష్క వాగ్దానాలు చేస్తుంటారు. అటుతరువాత ప్రజల కోర్కెలను చెవినపెట్టరు.

కాబట్టి మాబస్తీలోని ప్రజల ఇబ్బందులను గుర్తించి అక్కడ దోమలబాధ నివారణకు, డ్రైనేజీసదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా మునిసిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పంజగుట్ట
హైదరాబాద్ జి. వెంకటస్వామి

* * * *

## నూలుపై అమ్మకంపన్ను సమస్య

ఆర్యా!

నిత్యజీవితావసర వస్తువులతోపాటు చేనేత పరిశ్రమకు ఉపయోగపడు నూలురంగులు, రసాయనాల ధరలు పెరగడం ఈ పెరిగిన ధరలలోఉత్పత్తి చేసిన వస్త్రాలు విక్రయం కాకపోవడం. చేనేత పారిశ్రామికుల స్థితి దినదినం దుర్భరంగా తయారగుచున్నది. ఇందుకు మన ప్రభుత్వం చేసేర పారిశ్రామికులకు ఇతోధికంగా సహకారం చెయ్యాల్సి యుండును. నెమలికంటినిరు వేటకానికి ముద్దా? యన్నట్లు మనరాష్ట్రప్రభుత్వం చేనేత పరిశ్రమకు ఉపయోగపడే నూలుపై సేల్సుటాక్స్ అనసంగా పెంచించటం చాలా అన్యాయం.

చేనేత పారిశ్రామికులకు ఉపయోగింపబడు నూలుపై కేంద్ర ప్రభుత్వం లోగడ అదనంగా ఎక్సైజ్ డ్యూటిని విధించడమే గాక సెంట్రల్ సేల్సు టాక్సును కూడ పెంచింది. అంతే కాదు, విదేశీ మారకంలో రూపాయి విలువ తగ్గించు కారణంగా విదేశాల నుండి దిగుమతి అయ్యే పన్న రకాల నూలు మరియు రంగులు రసాయినాల ధరలు ప్రమితంగా పెరిగాయి. ఈ భారమే భరించలేక చేనేత పారిశ్రామికులు సిగిపోతూ సతమత మౌతున్నాడు ఇంతేకాదు. చేనేత వస్త్ర వ్యాపారంలో మూండ్యం ఏర్పడింది. ఈ కారణంగా చేనేత వస్త్రాల విక్రయం దినదినం దిగజారిపోతూంది. చేనేతసహకార సంఘాలలోనూ మాస్టర్ వీవర్సుల వద్దను చేనేత వస్త్రాలు నిల్వలు యుండి చేనేత పారిశ్రామికులకు కూలీలు ఇచ్చి పనులు కల్పించలేని పరిస్థితిలో యున్నారు. ముఖ్యంగా అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతినటంలో ప్రజలలో కొనుగొలుశక్తి కూడ తగ్గిపోయినది. అందుకుపోతే నిత్యజీవితావసర వస్తువులు విపరీతంగా పెరిగాయి. ఈ కారణంగా చేనేత పారిశ్రామికులు ఆకలిబాధలకు గురిఅవుతున్నారు. దీనికితోడు ప్రభుత్వం మూర్ఖే నక్కపై కాటిపండువలె సేల్సుట్యాక్సును మూడు శాతంవరకు పెంచింది. ఇది ఈ డిసెంబర్ నెలనుండి అమలులోకి వస్తుందనికూడ ప్రకటించడం చాలా విచారకరం కాబట్టి ప్రభుత్వం వారు చేనేత పారిశ్రామికుల విషయం పునరాలోచించి వెంటనే ఈ సేల్సుట్యాక్సును రద్దుపరచాలని విజ్ఞప్తి.

కూచన రాజవీరు

* * * *

## చాదర్‌ఘాట్ వంతెన

ఆర్యా,

హైదరాబాద్

మీ చేతి వాచి

మా వి యు మ పెద్దమొ పరకంఠ్రింద రు. 6 19 జాయింట్ రి ప్ వాచి 5 ఏండ్ల గ్యారంటీతో మీకు లభిస్తుం ది పోస్టేజీ రు. 1-52 దనం. ఈ వరకం మా "హామీమావ పెండ్ ప్ కొనం దెయ్యంతోంది వర్తమాంక్ 1 ముద్ర అవ్వబడును

LONDON TRADING AGENCY,
Watch Suppliers (AB-S).
P.B. 88, JULLUNDUR CITY.

## ఆంధ్ర పిలుపు
### మీవ్యాధులన్నిటి విషయంపై

వైద్యవాచస్పతి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్
శర్మగారిని

దిగువ తెలిపిన కార్యక్రమం ప్రకారం సంప్రదించి సలహాలు పొందండి

హైదరాబాదు: 1-1-67: మ.4-00 నుంచి రా. 7-00 వరకు. 2-1-67: ఉ 8-00 నుంచి మ. 1-00 వరకు. మ. 4-00 నుంచి రా. 7-00 వరకు-తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్; ఫోన్ 35591.

నిజామాబాద్: 3-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-శాంతినివాస్

కరీంనగర్: 4-1-67: ఉ. 8-00 నుంచి సా 5-00 వరకు-శ్రీకృష్ణలాడ్జి

వరంగల్: 5-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-హోటల్ నట రాజ్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్ రోడ్, ఫోన్: 262

ఖమ్మం: 6-1-67: ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు-మైసూర్ కేఫ్, బస్ స్టాండ్ దగ్గిర. ఫోన్: 166

ఏలూరు: 7-1-67: ఉ. 8-00నుంచి మ. 2-00 వరకు-వసంత్‌మహల్ లాడ్జి ఫోన్: 90-ఎ.

కాకినాడ: 8-1-67 ఉ. 8-00 నుంచి సా. 5-00 వరకు - మోడరన్ లాడ్జ్, పల్లా రాయ స్ట్రీట్ ఫోన్: 261.

విశాఖపట్నం: 9-1-67: ఉ 8-00 నుంచి సా. 6-00 వరకు-హోటల్ ఊటీ కాకాగార్డెన్, ఫోన్ 2831

శ్రీకాకుళం: 10-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు - హోటల్ ప్రకాశ్

ఒరంపురం: 11-1-67. ఉ 8-00 నుండి సా 6-00 వరకు-ఆనందభవన్ మ్యునిసిపల్ ఆఫీసువద్ద

విజయనగరం: 12-1-67: ఉ 8-00 నుంచి సా. 6-00 వరకు - ప్రశాంతి విహార్, ఫోన్: 350

తుని: 13-1-67: ఉ 8-00 నుంచి సా. 6-00 వరకు-విశ్వనాథ్‌లాడ్జి

రాజమండ్రి: 14-1-67. ఉ 8-00 నుంచి సా 5-00 వరకు-శాంతినివాస్. బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఫోన్: 267

విజయవాడ. 15-1-67 ఉ. 8-00 నుంచి మ. 1-00 వరకు. మ. 4-00 నుంచి రాత్రి 7-00 వరకు-వెల్‌కమ్ హోటల్. సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286

గుంటూరు: 16-1-67: ఉ. 8-00 నుంచి సా. 6వరకు-ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, ఫోన్: 181

ఒంగోలు: 17-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-కొచ్చిన్ కేఫ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.

నెల్లూరు: 18-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-శ్రీతోమలా లాడ్జి కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ ఎదుట, ఫోన్: 276

కడప: 19-1-67: ఉ. 8-01 నుంచి సా. 6-00 వరకు - మణీసి హోటల్ న్యూటౌన్‌రోడ్, ఫోన్: 376

మదనపల్లి: 20-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు - అశోక హోటల్

అనంతపురం: 23-1-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు - రాయల్ కైై రింగ్ రూమ్స్, శ్రద్ధిల్డింగ్, బళ్లారి రోడ్

కర్నూలు: 24-2-67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-పుడ్‌ల్యాండ్స్ హోటల్, ఫోన్: 220

ఆదోని: 25-2-67: ఉ 8-00నుంచి సా. 6-00 వరకు-హోటల్ ప్యాలెస్

రాయచూర్: 26-2-67: ఉ 8-00 నుంచి సా 6-00 వరకు-మిడ్‌లా డ్స్ హోటల్

మహబూబ్‌నగర్: 27-2 67: ఉ. 8-00 నుంచి సా. 6-00 వరకు-గణేశ్ విలాస్, బస్‌స్టాండు ఎదుట.

సమయానికి రాలేకపోతే మాకోసం ఎదురుగా ఉండేందుకై వీరు పిలుస్తున్నచోటికి విమానంలో ప్రయాణం చేస్తాను.

పైన తెలిపిన కార్యక్రమాన్ని గుర్తుంచుకుని వారి అమూల్య సలహాలను వ్యాధిగ్రస్తులు, దీర్ఘకాల బలహీనత అజీర్ణరోగములు, నిద్రలేమి చిరుగుడు, ఉన్మాదము, హిస్టీరియా, అతిమూత్రము. లుకోడెర్మా, ఫిస్టులా, ఉబ్బసము మొదలగు వారు మొదటి ఇంటర్వ్యూలోనే తీసుకోండి.

KALPA PHARMACY
Navratna Chowk
JULLUNDUR CITY
(East Punjab)

# వాణిజ్యభూమి

## కలకత్తాస్టాక్ మార్కెట్‌లో పెక్కు కంపెనీల షేర్లధర తగ్గుదల

కలకత్తా, డిసెంబర్ 28

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు ప్రారంభమైన కొత్తభాకాల వ్యాపారం స్వల్పంగా జరిగి పెక్కు కంపెనీలవాటాల ధరలు మరింత తగుదల చూపాయి.

ఇండియన్ బరవ్స్ తగ్గు స్థాయిలో 29-28 వద్ద ప్రారంభమై చురింపతగ్గి 28-22 వద్ద ముగిసింది. గెస్టకీన్ విలియమ్స్ 17-00వద్ద ప్రారంభమైమార్పు లేకుండా ముగిసింది. ఇండియన్ కాపర్ తగ్గు స్థాయిలో 2-48 వద్దప్రారంభమై స్వల్పంగా పెరిగి 2-47వద్ద ముగిసింది. సెక్ట్రయిల్ మెషినరీ వాటాల ధర కూడా 17-20 వద్ద తగ్గు స్థాయిలో ప్రారంభమై17-85కి పెరిగింది. విర్లాజనవరి 28-35నుండి తిరిగి 28-45కి చేరుకోగా హిందూస్థాన్ జనవరి 12-25 వద్ద మార్పులేకుండా ముగిసింది. టరియంట్ పవర్స్ ప్రారంభధర 32-10 వద్ద, శ్రీ గోపాల్స్ ప్రారంభధర 25-00, వద్ద మార్పు లేకుండా ముగిసాయి.

మిశ్రమజాబితాలో డన్‌లప్ రబ్బర్ 19-25. (ఎక్స్ బోనస్) నుండి 19-89 కి హిందుస్థాన్ మోటార్స్ 15-90 నుండి 15-94 కి. ఇండియన్ అల్యూమినియమ్ 28-60 నుండి 26-70 కి కోరామ్ ఇండస్ట్రీస్ 21-30 నుండి 21-40 కి పెరిగాయి.

ముగింపు ధరలు (డిసెంబరు 28)

కయర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా జనవరి 28-45 డన్‌లప్‌రబ్బర్ 19-30 (ఎక్స్ బోనస్) గెస్టకీన్ విలియమ్స్ 17-00. టైపూర్ ఉద్యోగ్ 9-15, హిందుస్థాన్ మోటార్స్ 15-94; ఇండియన్ అల్యూమినియమ్ 26-70; ఇండియన్ కాపర్ 2-47; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 7-72 ఇండియన్ బరవ్ 29-22; జె. కె. కాటన్ 6-20; కోరామ్ ఇండస్ట్రీస్ 21-40; సెక్ట్రయిల్ మెషినరీ 17-35.

నాన్ కయర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతం (1966) 53-40; 3 శాతం (1970-1975) 88-40; 4 1/4శాతం (1973) 97-60; 4 1/4శాతంఒరిస్సా (1970) 95-10; 5 1/2శాతం ఒరిస్సా (1977) 92-50; 5 1/2 శాతం ఉత్తర ప్రదేశ్ (1978) 91-70.

బ్యాంకులు:-అలహాబాద్ 250-00, యునైటెడ్ (10-00) 7-69; యునైటెడ్ కమర్షియల్ 68-75.

కాటన్స్:- న్యూవిక్టోరియా 00-37 బిలాస్‌పూర్ స్పిన్నింగ్ 10-37; బొరియా 19-00; బిజిన్ 18-19.

జూట్లు:- అమ్మాల్‌గామేటెడ్ 9-25 స్టాండర్డ్ 7-00.

జనవరి:- అశోక్ రా 6-50; డెల్టా 68-00; వైపోటి 59-50 న్యూసెంట్రల్ 5-78; క్రెసిడెన్సీ2-81.

సిమెంట్స్:- బెంగాల్ పోటరీ 8-81 సోనీవ్యాలీ 3-28.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ ప్లాస్టిక్స్ 22-25; ఇండియన్ ఎక్స్ ప్లోజివ్స్ 22-31.

ఎలక్ట్రికల్స్:- పాట్నా 2-75.

ఇంజనీరింగ్ కంపెనీలు:- భారతీయ ఎలక్ట్రిక్ స్టీల్ 10-25.

బ్రిటానియా 6-62. బర్న్‌కంపెనీ 121-00, భారత్ భాల్ బేరింగ్ 8-62, జయ్ 9-87. ఇండియన్ స్టీల్ అండ్ వైర్ కంట్రిమ్యూటరీ 5-75. జె. కె. స్టీల్ 20-31. మార్టల్ 2-78.

మిశ్రమజాబితా:- అల్యూమినియమ్ కార్పొరేషన్ 10-37. గుడ్ ఇయర్ 23-37. గ్రాఫైట్ ఇండియా 9-69, హిందుస్థాన్ అల్యూమినియమ్ 21-81. హిందుస్థాన్ డెవలప్‌మెంట్ 4-00. హిందుస్థాన్ నేషనల్ గ్లాస్ 6-55. ఇనాస్ టోస్ 00-75, హిందుస్థాన్ పిల్కింగ్టన్ గ్లాస్ 9-10, హిందుస్థాన్ వైర్ ప్రోడక్ట్స్ 21-37. ఇంపీరియల్ టొబాకో 9-08 ఇండియన్ ఆక్సిజన్ 17-06 జార్జెస్ 69-50 మోహన్ మీకిన్ బ్రెవెరీస్ 14-81 నేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 23-31; ఫిలిప్స్ ఇండియా 22-37; వ్యాలీ ఇండియా 112-00; షాలిమార్ రోప్ 18-90; షేథియా మైనింగ్ 107-50; సిర్‌పిల్క్ 6-06; స్టువార్ట్స్ అండ్ లాయిడ్స్ 17-69; తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-75; యూనివర్సల్ ఎలక్ట్రిక్ 7-62; వాల్ ఫోర్డ్ 2-72; వూల్ కూంబర్స్ 6-25;

పేపర్ మిల్స్:- బెంగాల్ 23-00; పిప్పింగ్:- ఇండియా షేవర్ నేవి నేషన్ 26-26; ఇండియా స్టీమ్‌షిప్ 7-56.

టీ:- బాగ్‌మరి 6-06, బి ఎన్ రా 134-00, విమీశాద్ 7-50, సెంట్రల్ కచార్ 71-00, డుప్లాముడ్ 12-19, ఎజిల్ కాది14-50, పుతిన్ కాది10-00. వైజాగ్ 12-19.

ప్రపకెన్స:- న్యూవిక్టోరియా 00-56. చివవ్వ 70-00 గూడ్‌వుల్ 83-00. హెస్టింగ్స్74-00 ఫ్రాంక్ లూ 45-00. కలకత్తా ఎలక్ట్రిక్ 8-90, హార్ట్‌గ్లాస్టర్ (రెండవది) 60-00. హిందుస్థాన్ అల్యూమినియమ్ (9 శాతం) 98-50, మెక్లోడ్ (రెండవది) 51-50. కేవనల్ టొబాకో (రెండవది) 57-00, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ (ఎ) 86-00, కోట ము లై 18-00.

## యూనిట్ ధర

బొంబాయి, డిసెంబర్ 28

రేపటినుంచి29వతేదీయూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-40 తిరిగి కొనుగోలుధర 10-00.

## బొంబాయి మార్కెట్లు

బొంబాయి, డిసెంబర్ 28

బులియన్ మార్కెట్:-

డిమాండు తక్కువగా ఉండడంతో బులియన్ మార్కెట్‌లో ధరలు తగ్గుదల చూపాయి.

వెండి (996) 4-00 తగ్గి 860-00, వద్ద. (9-16) 3-90 తగ్గి 858-00వద్ద ముగిసాయి.

బంగారం (10 గ్రాములు) ధర స్వల్పంగా తగ్గి 146-00 వద్ద ముగియగా సవరన్ ధర 125-00 వద్ద స్థిరంగా ఉంది.

## ప్రత్తి మార్కెట్

వాయిదా మార్కెట్‌లో వ్యాపారం ఏమీ జరగలేదు. రెడిధరలమార్కెట్‌లో వ్యాపారం నిదానంగా సాగింది. విదేశీ వ్యాపారంలో మూడాన్, అమెరికన్ రకాల ప్రత్తికి గిరాకీ లభించింది.

## నూనెగింజల మార్కెట్

భారీ ఎత్తున జరిగిన వ్యాపారంలో వేడుకూడా ధరలు పెరుగుదల చూపాయి.

ఆముదాలు (ప్రపిల్) ధర హెచ్చు స్థాయిలో 188-80 వద్ద ముగిసింది. అవిసెలు (ప్రపిల్) ధర స్వల్పంగా పెరిగి 163-75 వద్ద ముగిసింది.

రెడి ధరల మార్కెట్‌లో వేరుసెనగ (మద్రాసు) 108-50 ఎఫ్. ఎ. క్యు 108-00 వేరుసెనగనూనె (ఎక్స్‌మిల్) 48-85. ఆర్. ఆర్. 42-80 ఆముదం కమర్షియల్ 37-40. అవిసెనూనె 41-50 వేరుసెనగ(డిసెంబర్ )684-00.

## బొంబాయి మార్కెట్

బుధవారం, 28-12-1966

| | |
|---|---|
| వెండిరెడి | 360-00 |
| లవంగాలు | 298-00 |
| మిరియాలు | 214-00 |
| పాదరసము | 7400-00 |
| పుదీన | 122-00 |
| కర్పూరం | 25-00 |

### నూనెగింజలు రెడీ

| | |
|---|---|
| వేరుసెనగ పెద్దవి | 101-09 |
| నిజాం | 102-00 |
| కోరమాండల్ రెడి | 106-00 |
| అవిసె చిన్నవి | 89-00 |
| అవిసె పెద్దవి రెడి | 94-00 |
| అవిసెనూనె రెడి | 42-25 |
| ఆముదాలు (మద్రాసు) | 74-50 |
| ఆముదాలు పెద్దవి | 78-50 |
| వేరుసెనగ నూనె | 40-20 |
| ఆముదం (మొదటి) | 40-00 |
| ఆముదం (రెండవ) | 37-50 |
| కొబ్బరినూనె రెడి | 46-00 |

## ఆమోస్ దీపకు సెక్రటేరియట్ సిబ్బంది వందతు

హైదరాబాద్ డిసెంబర్ 28

సచివాలయంలో పనిచేసే 9 వేల మంది ప్రభుత్వోద్యోగులు నేడు మధ్యాహ్నం సమావేశమై శ్రీకె.ఆర్. ఆమోస్ నిరాహారదీక్షను సమర్థిస్తూ తీర్మానం ఆమోదించారు.

హైదరాబాద్ కేంద్ర ఎన్. జి. వోల సంఘ కార్యదర్శి శ్రీ కె.ఆర్.ఆమోస్ నిన్నటినుండి నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఎన్. జి. వోల కోర్కెలను ఆమోదించడానికి ప్రభుత్వం ఎట్టి ఉద్యుక్తత వ్యక్తంచేయలేదు. కాబట్టి రేపు రాష్ట్ర మంతటా ఎన్. జి. వోలు, ప్రదర్శనలు జరుపుతారు,

ప్రభుత్వోద్యోగుల సమ్మె నాయకులు, పెక్కుమంది. ఐ. యన్. టి. యు. సి నాయకులు మహమ్మద్ గౌసు నేడు కె. ఆర్. ఆమోసును సంబర్శించి అయనను ప్రశంసించారు.

## యం. యన్. రాయ్ భావాలపై ప్రముఖుల ప్రసంగాలు

జనవరి 1వతేదినుండి 7వతేదీవరకు నగరంలో సభలు

హైదరాబాద్, డిసెంబరు 28

సాంస్కృతిక స్వేచ్ఛారథం. కేవన లిబ్టు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన పర్యాటయిన ఆపులగోపాల కృష్ణమూర్తి స్మారకోపన్యాసాల సందర్భంలో వచ్చే నెల మొదటి తేదీ నుండి పడవ తేదీవరకు యం. యన్. రాయ్ భావాలపై ప్రముఖులు ప్రసంగిస్తారు.

జనవరి మొదటి తేదీఆదివారంనాడు సాయంత్రం నిజాం కాలేజీ హాలులో జరిగే సభలో ఉస్మానియా యూనివర్సిటీ రాజకీయ శాస్త్ర అధ్యాపకులు డాక్టరు బి. వి. వి. కర్మ "రాయ్ మానవీత దృక్పథం" అను అంశంపై ప్రసంగిస్తారు.

సోమవారం నాడు సాయంత్రం బర్కత్‌పురా ఏషియన్ స్టడీసి ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో జరిగే సభలో "పార్టీరహిత ప్రజాస్వామ్యం" అను అంశంపై గోరా ప్రసంగిస్తారు.

4వ తేదీ బుధవారం సాయంత్రం ఏషియస్ ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో జరిగే సభలో "రాయ్ నవ్య మానవవాదం" అను అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ శ్మీకశత్వశాస్త్ర అధ్యాపకులు ప్రొఫెసర్ అలీమ్ ఖాందీ మీర్జీ ప్రసంగిస్తారు.

5వ తేదీ గురువారం నాడు సాయంత్రం ఇదే ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో జరిగే సభలో "వైజ్ఞానికశాస్త్ర తత్వం" అను అంశంపై బొంబాయి కీర్తి కాలేజీప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యం. పి. రిగే ప్రసంగిస్తారు.

6వ తేదీ సాయంత్రం ఇదే స్థలంలో జరుగనున్న సభలో "ఆర్థిక రంగంలో రాయ్ భావాలు" అను అంశంపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజికి చెందిన ప్రొఫెసర్ జి. ఆర్. డాల్వీ ప్రసంగిస్తారు.

7వ తేదీ సాయంత్రం నిజామ్‌కాలేజి హాలులో జరుగనున్న చేటి పరిస్థితులలో "రాయ్‌భావాలకుగల ప్రాధాన్యం"అను అంశంపై బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి వి. యమ్. తర్కుండే ప్రసంగిస్తారు.

# బీహార్ మాజీ కాంగ్రెస్ వాదులకొత్త పార్టీ స్థాపన

## 1500 మంది ప్రముఖులు పాల్గొన్న సమావేశంలో నిర్ణయం

పాట్నా, డిసెంబరు 28 (యు.ఎన్.ఐ)

బీహార్ పి.సి.సి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. పి. సిన్హా నాయకత్వాన కాంగ్రెసు నుండి నిష్క్రమించిన 1500 మంది ప్రముఖ కార్యకర్తలు కొత్త రాజకీయ పార్టిని స్థాపించుకోవాలని నేడు నిర్ణయం తైకొన్నారు. రానున్న జనరల్ ఎన్నికలలో "అవినీతి పీరులైన" కాంగ్రెసు అభ్యర్థులను ఓడించాలనేది ఈ పార్టీ లక్ష్యంగావారు ప్రకటించారు.

రామ్‌గఢ్ రాజా శ్రీ కామాఖ్య నారాయణ్ సింగ్, పార్లమెంటు సభ్యుడు. జనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వర పటేల్, రామగఢ్ మహారాణి లలితా రాజ్యలక్ష్మి సుమారు 50 మంది శాసన సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. ఈ 50 మంది శాసన సభ్యులలో అధిక భాగానికి కాంగ్రెసు పార్టి టిక్కెట్లు నిరాకరించింది.

శ్రీ మహామాయా ప్రసాద్ అధ్యక్ష తన 11 మంది సభ్యులతో అడ్‌హాక్ కమిటీని ఈ సమావేశం ఏర్పాటుచేసి, రానున్న ఎన్నికలలో "అవినీతి పరులైన" కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడానికి చర్యలను రూపొందించవలసిందిగా ఈ సమావేశం కోరింది. ఈ కొత్త పార్టీలో చేరి రాష్ట్రంలో అవినీతి నిర్మూలనలో సహకరించవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బినోదానందర్ఝా, శ్రీ కామాఖ్య నారాయణ్ సింగ్ వంటి ప్రముఖులకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఎన్నో సంవత్సరాలుగా తమ సర్వస్వాన్ని పార్టీకి ధారపోసిన పిమ్మట కాంగ్రెసు నుండి పై దొలగాలని తాము నిర్ణయించుకోవటానికిగల కారణాలను వివరిస్తూ, శ్రీ మహామాయా ప్రసాద్ యిలా అన్నారు:-

రాష్ట్ర కాంగ్రెస్‌లో అవినీతి పరులైన వాయకులపై చర్యలు తైకొనవలసిందిగా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాన్ని అభ్యర్థించాను. వారిని శిక్షించడానికి మారుగా సురక్షితమైన నియోజకవర్గాలను అధిష్ఠాన వర్గం వారికి కట్టబెట్టింది.

ఏమైనామేముదినిని సహించబోము. అవినీతికి వ్యతిరేకంగా మేము ఉద్యమం నడిపిస్తున్నాము.

డిసెంబరు 17వ తేదీన ప్రభుత్వానికి కబుసుకొన్న పిమ్మటనే కాంగ్రెస్ నుండి పై దొలగాలని నిర్ణయం తైకొన్నాము.

## కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలపట్ల కూడా ప్రజల వైముఖ్యం

జనసంఘ కార్యకర్తలకు లక్ష్మీనారాయణ పెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

కాంగ్రెసేతర పక్షాలకు వ్యతిరేక భావంకలదు కాబట్టి ఈ వ్యతిరేకత మూలంగా ప్రతిపక్షాలకు గెలుపు దాసంతటఅదే లభిస్తుందని సంతృప్తి పడరాదనీ, ఒకవైపు కాంగ్రెసేతర పార్టీలే కతఉన్నవ్పటికీ మరొకవైపు ప్రతిపక్షాల పట్ల కూడా అంతే విముఖత కలదనే విషయం విస్మరించరాదని జనసంఘ నాయకుడు శ్రీ లక్ష్మీనారాయణ తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు.

భోపాల్‌లో జనసంఘ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మీనారాయణ పై విధంగా అన్నారు

ఆలోచనాపరులైన ఓటరు కూడా కాంగ్రెస్‌కు వోటు చేయడానికి ఇచ్ఛ గించడని అయన అన్నారు.

వీలయినంత అధిక సంఖ్యలో విద్యావంతులైన మధ్యతరగతి వోటరు తమ వోటు హక్కును వినియోగించేట్టు చూడాలని అయన, కార్యకర్తలనుదోధించారు.

హాయిని గొలిపే
వెచ్చదనాన్నిస్తాయి
సింప్లెక్స్
ప్లెయిన్ బ్లాంకెట్లు

(ఫుల్ ఓల్ వూల్)

జనతా * మూన్‌రోవర్ * సంగం * ఆపరా * రాజా * సిటీగ్ బ్యూటీ * వూల్‌మాస్టర్ * చీరో బెడ్ * రాకీగార్ * డిప్సీ

సింప్లెక్స్ వులెన్ మిల్స్
పాదచారులేయాస వాసి, దాదాభాయ్ నౌరోజీరోడ్, బొంబాయి-1
ఏజంట్లతో సంప్రదించండి.
1. ప్యారమౌంట్ ట్రేడర్స్, చంద్రవిల్డింగ్, ఎవెన్యూరోడ్, బెంగుళూరు-2
2 ది సర్వోదయ కార్పొరేషన్, 12 సైలామ్ మార్కెట్, సికిందరాబాద్-3

ఆంధ్రా రీరోలింగ్ వర్క్స్

నేడు, 1966 డిశంబరు 29న మధ్యాహ్నం 4-30 గంటలకు

తమ మూడవ యూనిట్‌కు, మూసాపేట సనత్‌నగర్‌లో

రాష్ట్ర పరిశ్రమల మంత్రి
డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డిగారు
ప్రారంభోత్సవం చేస్తారు

సనత్‌నగర్, హైదరాబాదులో ఆంధ్రా రీ-రోలింగ్ వర్క్స్ మూడవ యూనిట్ ప్రారంభోత్సవ సందర్భంగా మా శుభాకాంక్షలు

హింద్ స్టీల్ కార్పొరేషన్
15-2-283, మహరాజ్‌గంజ్, హైదరాబాద్

తమ మూడవ యూనిట్ ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా
ఆంధ్రా రీ-రోలింగ్ వర్క్స్
సనత్‌నగర్, హైదరాబాద్
వారికి మా శుభాకాంక్షలు
సికింద్రాబాద్ ఐరన్ అండ్ స్టీల్ సిండికేట్
బన్సీలాల్ పేట దగ్గర, రవాడిగూడ, సికిందరాబాద్-16

తమ మూడవ యూనిట్ ప్రారంభోత్సవం చేస్తున్నందుకు
ఆంధ్రా రీ-రోలింగ్ వర్క్స్
సనత్‌నగర్ హైదరాబాద్ వారికి అభినందనలు
లాల్‌చంద్ ఓర్ఫూ అండ్ కో
ఫీల్డ్ ఖానా, హైదరాబాద్-12

తమ మూడవ యూనిట్ ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా
ఆంధ్రా రీ-రోలింగ్ వర్క్స్
సనత్‌నగర్, హైదరాబాద్
వారికి మా శుభాకాంక్షలు
సత్యనారాయణ్ ఎలక్ట్రిక్ వర్క్స్
కింగ్స్‌వే, సికిందరాబాద్

తమ మూడవ యూనిట్ ప్రారంభోత్సవం చేస్తున్నందుకు
ఆంధ్రా రీ-రోలింగ్ వర్క్స్
సనత్‌నగర్, హైదరాబాద్ వారికి
మా అభినందనలు
సదరన్ ఇండస్ట్రియల్ ట్రేడర్స్
1వలి, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

(A.A.)

## భారత, నేపాల్ సంబంధాలలో చిక్కుల పరిష్కారానికై సంయుక్త కమిటీ ఏర్పాటుకు అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (యు.ఎన్.ఐ)

భారత, నేపాల్ దేశాల మధ్య సంబంధాలలో ఇబ్బందులేవైనా పర్యవసితే వాటిని పరిష్కరించే నిమిత్తం ఉభయ ప్రభుత్వాల సంయుక్త కమిటీని ఏర్పాటుచేయటం జరిగింది. ఈ కమిటీ సమావేశాలు రెండు నెలలకొకసారి పంపున జరుగుతాయి. వంతులవారీగా న్యూఢిల్లీ, ఖాట్మాండులలో ఈ సమావేశాలు జరుగుతాయి.

ఉభయదేశాల అధికార ప్రతినిధివర్గాలు ఖాట్మాండూలో జరిపిన చర్చలలో జరిగిన నిర్ణయాలలో ఈ కమిటీ ఏర్పాటు కూడా ఉన్నది. ఈ చర్చలు నేడు ముగిసాయి.

ఈ చర్చల సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి:-

ఉభయదేశాలు ఒకరికి అవసరమైన వస్తువులు మరొకరు తమవద్ద లభ్యమైన వస్తువులు పేరుకు సరఫరాచేస్తూ ఉండటానికి అంగీకారం కుదిరింది.

నేపాల్ ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ కుమారమణి దీక్షిత్ భారతప్రభుత్వ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ సి. వి. ఆలో ఉభయ దేశాధినివర్గాలకు నాయకత్వం వహించారు డిసెంబర్ 20 నుండి 27 వరకు చర్చలుజరిగాయి. లోగడ ఒప్పందం కుదిరినప్పటినుండి సంభవించిన వరిణామాలపట్ల ఉభయులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నేపాల్ పారిశ్రామిక కాలివృద్ధికి సహాయంచేయాలనే అభిప్రాయాన్ని భారతప్రతినిధివర్గం వ్యక్తపరిచింది. పిలైనంత త్వరలో పారిశ్రామిక సహకార సంయుక్తమండలి ఏర్పాటుకు అంగీకారం కుదిరింది.

నేపాల్‌కు సముద్రతీరం లేని కారణంగా భారత దేశరేవులద్వారా విదేశీ వస్తువుల సరఫరా వివయంలో ప్రస్తుతంఉన్న అభ్యంతరులు తొలగించాలని అంగీకారం కుదిరింది

నేపాల్ నుండి భారత రాజధానికి గంజాయి రవాణాను నిషేధించటం జరిగింది.

## సింహళంలో భారత రాయబారిగా గుణదేవియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (యు.ఎన్.ఐ)

ఇటీవల సరసు రాష్ట్రపతి కార్యదర్శిగా పనిచేసిన శ్రీ సైడి గుణదేవియాను ధీమ్‌సేన స్థానంలో సింహళంలో భారత హైకమిషనర్‌గా నియమించారు. 1967 ఫిబ్రవరిలో ఆయన పదవీ స్వీకారం చేస్తారు.

# ప్రతిపక్షాల ఐక్య సంఘటన ఏర్పాటుకు ఫతేసింగ్ యత్నం

ఉమ్మతసర్, డిసెంబర్ 28 (పిటిఐ)

రాబోయే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకై ప్రతిపక్షాల ఐక్యసంఘటన ఏర్పాటుగురించి చర్చించేందుకై జనవరి 1న అకాలీదళ్ కార్యవర్గం అసాధారణ సమావేశాన్ని సంత్ ఫతేసింగ్ ఏర్పాటుచేశారు.

జనవరి 4వ తేదీన జరిగే చర్చలకు ప్రతినిధులను పంపవలసిందిగా ప్రతిపక్షాలకు ఆయన టెలిగ్రాములుపంపించారు.

స్వతంత్ర అతివాద, మితవాద, కమ్యూనిస్టుపార్టీలు, రిపబ్లికన్, ప్రజాసోషలిస్టు పార్టీలను ఆయన ఈ చర్చలకు ఆహ్వానించారు.

## జనవరి 2వ తేదీన ప్రధానితో నాగా తిరుగుబాటుదార్ల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

నాగా తిరుగుబాటు దారులతో ప్రధాని వచ్చే సమావేశం జనవరి 2వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

ఇంతవరకు జరిగిన చర్చలలో ఫలితమేమీ సాధించబడలేదు. ఈసారి కూడా వారు తిరుగుబాటు దారుల ప్రతినిధి వర్గానికి ఇదివరకటి వ్యక్తులే నాయకత్వంనహిస్తారనితెలుస్తున్నది. రాబోవు సమావేశంలో వారుతమ కోర్కెలను వివరిస్తారట. నాగా రాష్ట్రంలో కాల్పుల విరమణను పొడిగించే విషయం కూడా ఆసమావేశంలో చర్చకు రావచ్చు. నాగాలాండ్‌లో శాంతి కి రావచ్చు. నాగాలాండ్‌లో శాంతి కి మణ గడువు జనవరి నెలాఖరుతో ముగుస్తుంది.

## చైనాలో ఐదవ అణుబాంబు పరీక్ష

వాషింగ్టన్, డిసెంబర్ 28 (రాయిటర్)

చైనా నేడు ఐదవ అణుబాంబును పరీక్షించినట్లు అమెరికా అణుశక్తి సంస్థ ప్రకటించినది.

వాషింగ్టన్ ప్రయోగ కేంద్రంలో ఈపరీక్ష జరిపినట్లు తమకాంబు కొన్ని వందల కిలోటోపుల శక్తికలదని తెలిపినది.

## ఫతేసింగ్‌కు హామీ ఇవ్వలేదని ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ భగవత్ దయాల్ శర్మ ప్రకటించారు.

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఆయన యిలా ప్రకటించారు:- "సంత్ ఫతేసింగ్‌కు పోటీమాటగాకాని, లిఖితపూర్వకంగాకాని ప్రభుత్వంలో భాద్యతాయుత స్థానంలో ఉన్నవారెవరూ ఎట్టి హామీ ఇవ్వలేదని నేను స్పష్టంగా ప్రకటించగోరుతున్నాను. ఎవరైనా వ్యక్తిగతంగా ఏ వాగ్దానంచేసినా లేక హామీ ఇచ్చిఉన్నా, కేంద్ర ప్రభుత్వానికికాని, హర్యానా ప్రభుత్వానికికాని వాటికి కట్టుబడి ఉండవలసిన బాధ్యతలేదు."

## పరిష్కర్త నిర్ణయంపై ఒప్పందానికి సూచన

చండీగఢ్ హర్యానా రాష్ట్రానికి చెందాలి. ఈ విషయమై పరిష్కర్త నిర్ణయం పైనా కానీ దానిని శిరసావహిస్తామనీ, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు, అకాలీదళం ప్రమాణ పత్రంపై సంతకాలు చేయాలి.

సంత్ ఫతేసింగ్ కూడా దానిపైసంతకం చేయాలి. అలాంటి పద్ధతిలో, వీరో ఒక సాకు కల్పించుకొని తిరిగి ఆందోళన ప్రారంభించే అవకాశం ఉన్నది

చండీగఢ్ హర్యానాకే చెందాలని సరిహద్దు కమిషన్ సిఫార్సు చేయగా, అన్యాయంగా దానిని కేంద్ర పాలిత ప్రాంతం చేయడం జరిగింది. మా స్వంత ఇంట్లో మేము అద్దెకు ఉంటున్నట్లుగా ఉన్నది.

పరిమ్కర్తగా ఈవ్యవహారాలను ఫాగోళిక, ఆర్థిక, సాంస్కృతిక కారణాల ప్రాతిపదికపై నిర్ణయం చేయవలసి ఉంటుంది.

ప్రధానిగాక మరొకరెవరైనా పరిష్కార బాధ్యతను చేపట్టడానికి అంగీకరిస్తారా అని ప్రశ్నించగా, "ప్రధాని కాని, లేక ప్రధాని సూచించిన మరొక వ్యక్తికాని మధ్యవర్తిగా ఉండటానికి అంగీకరించాలి."

## పరిష్కర్త విచారణలో పాదనకై పంజాబ్ పి.సి.సి. నిన్నాహాలు

చండీగఢ్:- హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లలోని పంజాబీ భాషా ప్రాంతాలను పంజాబ్ రాష్ట్రంలోవిలీనం చేయాలని బలమైన వాదన వ్యక్తం చేసేందుకై శ్రీవన్స్‌రాజ్‌శర్మనేతృత్వాన ఒక ప్రత్యేక కమిటీని పంజాబ్ పి.సి.సి. ఏర్పాటు చేసింది. చండీగఢ్, భాక్రా ప్రాజెక్టుల విషయంలో కూడా ఈ కమిటీ వాదనలను సిద్ధం చేస్తుంది.

## ప్రధానితో హుడ్‌సన్ సమాలోచనలు

లోక్‌సభ స్పీకర్ శ్రీహుకుమ్‌సింగ్ నేటి సాయంత్రం ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకొని, సంత్‌ఫతేసింగ్‌తో, అమృత్‌సర్‌లో తాను జరిపిన చర్చలను గురించి వివరించారు. ఆ చర్చల ఫలితంగా సంత్ ఆయన అనుయాయులు ఆత్మాహుతి సంకల్పం విరమించడం జరిగింది.

# 30 రైలు ఇంజన్ల కొనుగోలుకు కెనడా రుణం

న్యూఢిల్లీ, డిసెంబరు 28 (యుఎన్ఐ)

చిన్న లైనుపై నడిచే 80 రైలు ఇంజన్ల పరిదుపై భారతదేశానికి 70 లక్షల డాలర్ల మొత్తం కెనడా రుణమిచ్చేందుకు ఆయా దేశాలప్రతినిధులు నేడు సంతకంచేసారు.

భారత దేశం పక్షాన ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ యస్. జగన్నాథన్ కెనడా పక్షాన భారత దేశంలో కెనడా హైకమిషనర్ డి. రోల్వాగ్రెడ్ మిచ్చల్ ఈ ఒప్పందంపై సంతకం చేసారు.

ఈ ఒప్పందం క్రింద భారతదేశానికి కెనడా 30 రైలు ఇంజన్లను సరఫరా చేస్తుంది.

పశ్చిమరైల్వే మండలంలోని చిన్న లైన్లపైన నడపడానికై ఈ ఇంజన్లను కొనుగోలు చేస్తున్నారు.

ఈ ఒప్పందం క్రింద లభించే రుణానికి వడ్డీ లేదు. ఈ రుణం తిరిగి చెల్లించడానికి 50 ఏళ్ళ వ్యవధి ఇచ్చారు. అవసరమయితే మరో పదేళ్ళ వరకుకూడా ఈ వ్యవధిని పొడిగించవచ్చు.

## కేసరి పప్పులో విష పదార్థంతొలగించడానికి సులభోపాయం

హైదరాబాదు, డిసెంబరు 28 (యు. ఎస్. ఐ)

కేసరిపప్పులో పక్షవాతం వ్యాధికి కారణభూతమయ్యే విషార్థాలను తొలగించడానికి స్థానిక పాలిటెక్నిక్ పరిశోధనా సంస్థ సులభమైన పద్ధతిని కనిపెట్టినది.

ఈ పరిశోధనా సంస్థలో జరిపిన పరిశోధనల ఫలితంగా తొన్నలనే ప్రధానాహారంగా చాలా కాలంపాటు తీసుకున్నట్టయితే అనారోగ్యంచేసి చర్మం మొద్దుబారి, చివరకు మానసిక అనారోగ్యానికి కూడా దారితీయవచ్చునని అయితే తొన్నలనుకూడా శుద్ధిచేసి వాటినుండి అనారోగ్యాన్ని కలిగించే పదార్థాలను తొలగించడానికి ఇప్పుడు కృషి జరుగుతున్నది.

## డాక్టర్ అబూ హానస్ సిద్దీకి

హైదరాబాద్, డిసెంబర్ 28 (ఎ.ఎన్.ఎస్)

ఉస్మానియా ఆస్పత్రిలో ఫిజిషియన్‌గా ఉన్న డాక్టర్ అబూల్ హానస్ సిద్దికిని అంతర్జాతీయ ఫార్మకోథెరపీ పరిశోధనాసంస్థ సభ్యులుగా నియమించారు.

## ఇంగ్లీషు అధ్యాపకుల మహాసభ

(1వ పేజీ తరువాయి)

వేత్తలు విజ్ఞాన చాయకమైనవిషయాలు కూడా అర్థమవాన చేసు కో వా లని చెప్పారు. విజ్ఞానార్జనమే అనుభవమని, అనుభవమే విజ్ఞానమని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. విజ్ఞానం వల్లనే వినమ్రత కలుగుతుంది

అన్నామలై విశ్వవిద్యాలయాచాన్సలర్ శ్రీ ఎం.ఎస్. దొరైస్వామి అధ్యక్షోపన్యాసంలో, ఇంగ్లీషు భాష విలువలు తగ్గినందుకు గాడ విచారం వెలిబుచ్చారు.

ప్రారంభంలో, వైస్ ఛాన్సలర్ డాక్టరు డి.ఎస్. రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పుతూ, యావత్ప్రపంచానికి ఇంగ్లీషు భాష దర్పణంవంటిదని అభివర్ణించారు ప్రపంచంలోని ఉత్తమ సాహిత్యం ఇంగ్లీషుభాషలో ప్రతిబింబిస్తూంది. భారత దేశ ప్రజలలో జాతీయ చైతన్యం కలగడానికి సమైక్యభావానవెపొందడానికి ఇంగ్లీషుభాష ప్రధాన కారణమని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఇంగ్లీషు భాషా ప్రాధాన్యం చెక్కుచెదరదని ఆయన పక్కాడించారు.

ఛాన్సలరు రెడ్డి, అటుపిమ్మట యూనివర్సిటీ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఆంగ్ల భాషాధ్యాపకులు,రమారమి నాలుగు వందల మంది ప్రతినిధులు ఈసమావేశంలో పాల్గొన్నారు. నలుగురు ప్రతినిధులు విదేశాలనుండి కూడా వచ్చారు. మార్పుచెందిన దేశపరిస్థితులకు అనుగుణంగా ఇంగ్లీషు భాషా బోధనపట్టిట్టమైన నూతన విధానాలను,రెండు రోజులపాటు జరిగే ఆంగ్లభాషాధ్యాపకుల సమావేశంలో రూపొందిస్తారు.

## సంజీవయ్య పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 28

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య జనవరి 1న ఉదయం విమానంలో నగరానికి వస్తారు. మరో రోజు సాయంత్రం ఢిల్లీకి తిరిగి వెడతారు.

# ఇన్నింగ్స్ తేడాతో వెస్ట్ ఇండీస్ జట్టుకు ఓటమి

ఇండోర్, డిసెంబర్ 28 (యు.ఎన్ ఐ)

దాదాపు అంతా యువకులు కొత్త వారతో కూడుకొన్న సెంట్రల్ ఈస్ట్ బోర్డు జట్టు నేడు వెస్ట్ ఇండీస్ జట్టును ఇన్నింగ్స్ 44 పరుగుల తేడాతో ఓడించినది. నిన్న ఆటముగిసే సరికి రెండవ ఇన్నింగ్స్‌లో వెస్ట్ ఇండీస్ తొమ్మిది వికెట్లు పడ్డానికి 103 పరుగులుచేసినది.

నేడు ఆస్కారు ఫలాలే ఉండిపోయింది. అసలు నేటి ఆటనిమిషాలలో ముగిసినది. పేస్ బౌలర్ ముఖాశోగువా తొలి బౌలింగుతోనే ఆట ముగిసింది. కాలిమోర్, బాట్ లేయింగ్‌సే మిడ్ అనలోచని గోస్వామి లతిని క్యాచ్ చేశాడు.

గత రెండు రోజులలోవలెనే నేడు కూడా ఈ ఇద్దరు ఆటగాళ్లే ఈ పని సాధించడం ఒక విశేషం. ఈ మూడు రోజులలో పిల్లర్లు కలిసి 19 వికెట్లు పడగొట్టారు. గుహా 11 చుసిసోస్వామి 8, గోస్వామి మొదట ఫుట్‌బాల్ ఆటగాడు. అయితే క్రికెట్ రంగానికి మరి అక్కడా ప్రతిభా ప్రదర్శిస్తున్నాడు.

## ఉద్యోగుల కోర్కెలకు రాఘవాచారి సమర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వోద్యోగుల కోర్కెలను అంగీకరించాలని శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి నేడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు.

కనీస వేతనాలు కావాలన్న న్యాయమైన కోర్కెను నిరాకరించి ఆగరికత మైన ఏ ప్రభుత్వమూ తన ఉద్యోగులను ఈవిధంగా నిస్సహాయస్థితిలో పడవేయదని శ్రీ వి. పి. రాఘవాచారి నేడు జారీచేసిన పత్రికా ప్రకటనలో విమర్శించారు.

ఎన్. జి. వోల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించనందున విధిలేక శ్రీ ఆమోస్ నిరాహారదీక్షకు పూనుకోవలసివచ్చినదని, ఇటువంటి పరిస్థితి కల్పించినందుకు ప్రభుత్వం సిగ్గు పడవలెనని శ్రీ రాఘవాచారి అన్నారు.

క్రమశిక్షణాచర్య గైకొంటామనే ప్రభుత్వం బెదిరింపులు, హెచ్చరికలవల్ల చలించకుండా తమ ఆందోళనను, చావు బ్రతుకుల పోరాటాన్ని కొనసాగించడానికి ఉపాధ్యాయులు, ఎస్.జి. వోలు తదితర ప్రభుత్వోద్యోగులు కృతనిశ్చయులై ఉన్నారని శ్రీ రాఘవాచారి తన ప్రకటనలో నొక్కిచెప్పారు.

## భారతీయ శాస్త్రవేత్తల మహాసభ

జనవరి 3 నుండి నగరంలో ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 28 (యు. ఎన్. ఐ)

వచ్చేనెల 3వ తేదీనుండి ఇక్కడ జరుగనున్న భారతీయ శాస్త్రవేత్తల మహాసభలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 2 వేల మంది ప్రముఖులు పాల్గొంటారు.

ఆరురోజులపాటు జరిగే ఈ మహాసభకు ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభిస్తారు.

రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, హంగరీ, జపాన్, జర్మనీ, మొదలైన దేశాల నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ మహాసభకు వస్తారు.

# ఆస్ట్రేలియాకు డేవిస్ కప్ ఛాలెంజస్ విప్

మెల్బోర్న్, డిసెంబర్ 28 (పి. టి. ఐ; యు. ఎన్ ఐ)

అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీ డేవిస్ కప్‌ను ఆస్ట్రేలియా నిలబెట్టుకున్నది.

నేటితో ముగిసిన ఛాలెంజ్ రౌండ్ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా ఇండియాను చాలుగు సింగిల్స్ ఆటలలోను ఓడించినది. డబుల్స్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓడిపోయినది.

నేడు, చివరిరోజు, జరిగిన రివర్స్ సింగిల్స్‌లో రామనాథన్. కృష్ణన్‌ను 6-0-6-2-10-8 స్కోరుతో ఓడించారు. రెండవ రివర్స్ సింగిల్స్‌లో ఫ్రెడ్ స్టోలే జయదీప్ ముఖర్జీని 7-5-6-8 6-3, 6-7, 6-3 స్కోరుతో ఓడించారు.

మొదటి రివర్స్ సింగిల్స్‌లో రామనాథన్ కృష్ణన్ ఎమర్సన్‌పై ఎంతో పట్టుదలతో ప్రతిభావంతంగా ఆడారు. ఆస్ట్రేలియా ఆటగాళ్ళకు నిన్న పూర్తి విశ్రాంతి లభించినది. భారత ఆటగాళ్లు గత మూడురోజులుగా విశ్రాంతిలేకుండా ఆడవలసివచ్చినది. పైగా వాతావరణ పరిస్థితులు కూడా కృష్ణన్‌కు అనుకూలించలేదు, కృష్ణన్ నేడు ఎదురుగాలిలో ఆడవలసి వచ్చినది.

రెండవ రివర్స్ సింగిల్స్‌లో జయదీప్ ముఖర్జీ, స్టోలేకు ఏమాత్రం తీసిపోకుండా ఆడాడు.

డేవిస్ కప్ పర్యాటుచేసిన గత 60 సంవత్సరాలలోను శ్వేతజాతీయ దేశాలే వైనల్స్‌కు రాగలిగేవి. ఇతరదేశాలు వైనల్స్‌కు రాగలగడం ఇదే ప్రథమం. అందులో భారతదేశం వైనల్స్‌కు రావడం గర్వకారణం.

ఆస్ట్రేలియా ఇంతవరకు 15 పార్లు డేవిస్ కప్ గెలుచుకున్నది, అమెరికా 18 పార్లు, ఫ్రాన్స్ 8 పార్లు, బ్రిటన్ 4 పార్లు యీ కప్పును గెలుచుకున్నాయి.

## తిరుపతిలో విగ్గుల ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయం

తిరుపతి, డిసెంబర్ 28 (పి టి.ఐ)

ఇప్పుడు మద్రాసులో ఉన్న విగ్ ఫ్యాక్టరీ కాకుండా తిరుపతిలో మరోవిగ్గు ఫ్యాక్టరీ స్థాపించడానికి ప్రభుత్వ వ్యాపార సంస్థ నిర్ణయించినది,

వడు కొండలవానికి భక్తులు సమర్పించే తల నీలాలతో ఈ ఫ్యాక్టరీలో విగ్గులు తయారు చేస్తారు. ఒకటి రెండు రోజులలో సంస్థ అధికారులు ఫ్యాక్టరీ స్థాపన ఏర్పాట్లగురించి చర్చించడానికి తిరుపతి వస్తున్నారని దేవాదాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. ఈ విగ్గులకు విదేశాలలో ప్రత్యేకించి అమెరికాలో బాగా గిరాకీ ఉన్నది.

రాష్ట్రంలోని ఇతర దేవాలయాలకు కూడా భక్తులు సమర్పించే తలవెంట్రుకలను భద్రపరచి ఈ ఫ్యాక్టరీకి పంపడం ద్వారా ఆర్జనపెంచుకోవచ్చునని ఆయన అన్నారు.

## మునిసుశీల్ కుమార్ కు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పిటిఐ)

ప్రభాకర వాతావరణాన్ని కల్పించటానికై అందోళనాపద్ధతులను విరమించవలసిందిగా గోవధ నిషేధం గురించి మునిసుశీల్ కుమార్ చేసిన సూచనల పరిశీలన ఉపయోగకరం కాగలదని ప్రధాని ఇందిరాగాంధీ ఆయనకు రాసిన లేఖలో వివరించారు.

డిసెంబర్ 25న ప్రధానిలేఖకు సమాధానంగా పంపిన లేఖలో ప్రధానియిలా తెలిపారు: ఆదే రోజున జరిపిన చర్చలలో ప్రభుత్వ వైఖరి విదేశీయాంగ మంత్రి పార్లమెంటులో తానుచేసిన ప్రకటన దృష్ట్యా స్పష్టంగా తెలిపారు. వాటిని దృష్టిలో ఉంచుకొని మునిసుశీల్ కుమార్ సూచనలు వేటినైనాసరే పరిశీలించటానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నది. ప్రధాని లేఖ అందిన వెంటనే మునితన ముఖ్య అనుయాయులను సమావేశపరచి సమాలోచనలు జరిపారు.

సమగ్ర పరిశీలనానంతరం ప్రధాని లేఖకు ఆయన సమాధాన మిస్తారు.


ఈరోజునేకాదు, ప్రతిరోజు విచ్చేయండి!
నేడే ప్రారంభం
హోటల్ అర్పన
(వెజిటెరియన్)
దిల్ షాద్ టాకీస్ వద్దకున, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఉన్నతశ్రేణికి చెందిన రెస్టారెంటు, లాడ్జింగ్
* రకరకాల పదార్థాలు మా ప్రత్యేకత
* స్త్రీలకు, కుటుంబాలకు ప్రత్యేక ఏర్పాట్లుగలవు
Jamaheed

ప్రకటన
తాజ్ మహల్ హోటల్
సికింద్రాబాదు
గురువారం శలవు రద్దు
అనంఖ్యాకమైన మా అభిమానులు,పోషకుల కోరికను పురస్కరించుకొని
మా రెసారెంటు విభాగము
వారంలో అన్నిరోజులు, గురువారంతో సహా తెరచి ఉంటుందని
ప్రకటించడానికి సంతోషిస్తున్నాము

నేడే చూడండి! నేడే చూడండి!!
అన్నపూర్ణ వారి
డాక్టర్ చక్రవర్తి
నిర్మాత: డి. మధుసూదనరావు బి.ఏ.,
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
తా॥ వాగ్దేవరాణి, సావిత్రి, జగ్గయ్య, జానకి, గుమ్మడి, వగైరా
బసంత్-హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30
నవయుగ

ప్రకటన
దక్షిణ మధ్య రైల్వే
దిగువ తెలిపిన పనికి సీలువేసిన కొండర్లు 1967 జనవరి 11వ తేదీన మధ్యాహ్నం 1-00 వరకు నిర్ణీత ఫారాలలో తీసుకోబడును.

| పని పేరు | పని అంచనా విలువ | సెక్యూరిటీ డిపాజిట్టు | ధరావతు | మొత్తం డిపాజిట్ | కాల పరిమితి |
|---|---|---|---|---|---|
| సికింద్రాబాద్‌లోని ఐ.ఆర్.ఎస్.ఇ.టి. భవనపు ఆడిటోరియమ్‌కు తోసలఅలంకరణ | రు. 86.000 | రు. 430 | రు. 1,720 | రు. 2,150 | 4 నెలలు |

ఇతర వివరాలకు రు. 2/- (రెండు రూపాయలు మాత్రమే) ఖరీదుచేసే కొండరు ఫారాలను దిగువ సంతకం చేసిన చార నుంచి పొందవచ్చును.
ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
సికింద్రాబాద్

ఆపరేషన్ లేకుండా....
ముద్ద 80 రకాలు. భగంధరం, క్యాన్సర్, మొలలు, టాన్సిల్స్, కంతులు మొదలైన వ్యాధులను ఎన్నటికీ తిరిగి రాకుండా బాగు చేయుదుము.
ఉబ్బసం, మధుమేహం, నరపుంపకత్వం, మేహవాతపు పొప్పులు, కడుపునొప్పి, బహిష్టు నొప్పి, కుష్ఠు, బొల్లి, తామర మొదలైన సర్వ దీర్ఘ వ్యాధులను పూర్తిగా, ఎన్నటికీ తిరిగి రాకుండ బాగుచేయుదుము.
డా॥ సి. రామారావ్.(R.M.P)
శ్రీసాయి వైద్యశాల
8-2-289, కుమ్మరిగూడారోడ్ (స్టేషన్‌రోడ్ సైక్యాట్నల్‌కు ఎదుటి వీధి)
కాచిగూడ, హైదరాబాద్-27
(ఆది, సోమ గురువారములు)
కొండాపురం బస్సుస్టాండ్ (పక్క హనుమకొండ (శుక్ర) శనివారములు)
వాడ్ మహల్ హోటల్ కర్నూలు (మంగళ, బుధవారములు)
రోగులు స్వయంగావచ్చి పరీక్ష చేయించుకొని చికిత్స పొందాలి
(B.A.P.)

అందరూ చూడవలసిన చిత్రం!
సి.వి.ఎం. ప్రొడక్షన్స్
లేత మనసులు
డైరెక్షన్: కృష్ణశర్మ పంజు
హీరో/హీరోయిన్లు: తాతినేని ప్రసాద్/కుమారి
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

దీపక్-హైదరాబాద్
2-00, 5-45, 9-30
అలంకార్-సికింద్రాబాద్
2-30, 6-00, 9-30
శ్రీనివాస్ వరంగల్ ప్రభాత్ అశోక్ నిజామాబాద్ రోజ్ కరీంనగర్

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.E.E. Editor: Gora Sastry.


## ఆకాశవాణి

శనివారం 31-12-1966

### హైదరాబాద్-ఎ

405.4 మీ.(740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-40 అంగ్లములో వార్తలు 6-45 మాసముహూర్తావళి 6-50 హార్మోనీ గోష్ఠి నిలయవిద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 గాసుసుధ 7-45 సుగంధ సంగీత్ 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. 11-46 సూర్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శ్రామికుల కార్యక్రమము 1-00 తరుణభారతి 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ్ పై 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చపల్ పహల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాటి శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానికప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 అంగ్లములో (ఉర్దూ) (హైదరాబాద్, కడప లు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యాపసాయికవిషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీప్తి 7-30 చిత్రసీమ 7-45 నాటిక (విజయవాడ నుండి రిలే) 8-00 ప్రసంగం (హిందీ) 8-10 వరిచయప్రతం 8-20 ప్రసంగం (ఉర్దూ) 8-40 చిత్రసీమ 9-00 అంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము మల్లిఖార్జున్ మన్సూర్ 11-00 అంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన. జనగణమన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

కడప

388.8 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

శనివారములు మాత్రమే

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

### విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

39.42 మీ (9555 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ వలె 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800కిలోసై)

8-00 హైదరాబాద్ వలె 9-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

11-45 గాత్ర సంగీతం నిలయ విద్వాంసుడు 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ వలె 2-10 చిత్రసీమ 2-30 పి.టుప్పుస్వామి వయొలిన్ 3-30 హైదరాబాద్ వలె 4-00 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

5-30 హైదరాబాద్ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 8-20 హార్మోనీ నిలయ విద్వాంసులు 8-30 హైదరాబాద్ వలె 9-20 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ వలె 11-10 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, కనకదాసు కీర్తనలు 6-40 అంగ్లములో వార్తలు 6-45 మాసముహూర్తావళి 6-50 బజారుధరలు 6-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతపరిజ్ఞాన (సీనియర్లకు) 7-30 పాలసెల్లి 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాద్యబృందం 9-00 ప్రసారసమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-00 తరుణభారతి 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి. 3-00 (హైదరాబాద్ వలె 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 అధ్యాత్మిక రామాయణము కీర్తనలు 6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 హార్మోనియ వార్తలు 6-35 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 పంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీప్తి (హైదరాబాదు నుండిరిలే) 7-30 ప్రసంగం 7-45 నాటిక 8-00 సంగీతోత్సవము (మద్రాసు నుండిరిలే) 8-40 లలిత సంగీతం, 9-00 అంగ్లములో వార్తలు 9-30 విరామ సంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 అంగ్లములో వార్తలు 11-05 జనగణమన, ప్రసార సమాప్తి.

# ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి హైదరాబాద్ అనువైన స్థలం

## మహారాష్ట్ర ఆక్షేపణకు అణుశక్తి కమిషన్ సమాధానం

బొంబాయి, డిసెంబర్ 28 (యుఎన్ ఐ)

అణుశక్తి రంగంలో పరిశోధనలు, నూతన పద్ధతుల అభివృద్ధికై ట్రాంబే అణుశక్తి కేంద్రం నెలకొల్పబడినది. మామూలు పద్ధతిలో భారీ ఎత్తున ఉత్పత్తి కార్యక్రమాలు కొనసాగించడం ఈ సంస్థ లక్ష్యంకాదు కాబట్టి ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించాలని అణుశక్తి కమిషన్ నిర్ణయించినదని అణుశక్తి శాఖ నేడు ఇక్కడ జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

ఈ విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించడంపట్ల మహారాష్ట్ర ప్రభుత్వం ఆక్షేపించడాన్ని పురస్కరించుకొని అణుశక్తి శాఖ ఈ ప్రకటన జారీచేసినది.

ఈ విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించడానికి అనువైన స్థలం నిర్ణయించడానికై నియమించిన కమిటీ ఇందుకుఅవసరమైనవన్నీ పరిశీలించిన మీదట హైదరాబాద్ నగరము ఉత్తమమయినప్రదేశమని తెలియజేసినదని, పిల్పించడి కార్యాలయాలకు ఫ్యాక్టరీభవనాలు, స్థలం రసాయనిక పదార్థాలు, విద్యుచ్ఛక్తి నీటి సరఫరా తదితర మౌకర్యాల ఉత్పత్తి ఖర్చులతో అధ్యయనం చేయగా బొంబాయి, హైదరాబాద్ ప్రాంతాలలోనే ఈ ఖర్చులు తక్కువగా ఉన్నందువల్ల వీడారి పొదుగునా నిమ్ శీతోష్ణ వరిస్థితి నెలకొని ఉంటుంది కాబట్టి ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి హైదరాబాద్ ప్రాంతమేఅన్ని విధాల అనువైన ప్రదేశమని ఈ కమిటీ అభిప్రాయం.

ఈ విభాగాన్ని హైదరాబాద్‌కు తరలించే కార్యక్రమం జనవరి మొదటి వారంలో ప్రారంభమవుతుందని ఈ ప్రకటనలో తెలియజేసారు.